అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :175 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 28 - డిసెంబర్ - 2025

## భక్తులకు టీటీడీ అలర్ట్.. వైకుంఠ ద్వార దర్శనాలపై కీలక ప్రకటన



ఈ నెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలను నిర్వహించారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు

అమరావతి : వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమల శ్రీవారి ఆలయం ముస్తాబవుతోంది. ఈ నెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలను నిర్వహించారు. ఈ మేరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు క్యూలైన్లలో తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను మిగతా..2లో

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై ఛార్జ్‌షీట్... 23 మంది నిందితులు వీరే




సమగ్ర విచారణ జరిపినట్లు తెలిపిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం

భద్రతా లోపాలను గుర్తించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్న పోలీసులు

దర్యాప్తులో సమన్వయ లోపం ఉన్నట్లు వెల్లడైందని పేర్కొన్న పోలీసులు

హైదరాబాద్: గత సంవత్సరం సంధ్య థియేటర్‌లో పుష్ప-2 చిత్రం విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. మొత్తం 23 మందిపై అభియోగాలు మోపిన పోలీసులు, సినీ నటుడు అల్లు అర్జున్ పేరును ఏ-11గా చేర్చారు. వీరిలో 14 మంది నిందితులను అరెస్టు చేయగా, ముందస్తు బెయిల్ పొందిన తొమ్మిది మందికి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సమగ్రమైన, వివరణాత్మక దర్యాప్తు జరిపామని, మూడు రోజుల క్రితం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్



- కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి: కేటీఆర్
- 72 ఏళ్ల వయస్సున్న నాయకుడిని పట్టుకుని శాపనార్థాలు పెట్టడం దారుణమని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డికి ఒక్క భాష మాత్రమే వచ్చని, నాకు మూడు భాషలు వచ్చాయన్న కేటీఆర్

హైదరాబాద్: పార్టీ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, మిగతా..2లో

## డ్రగ్స్ నిర్మూలనకు అకుల్ సబర్వాల్ వంటి అధికారి

# అవసరమన్న బండి సంజయ్

- నూతన సంవత్సరం, పండుగ సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్న
- 2017 కేసు నాటి ఆధారాలను సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ




హైదరాబాద్: డ్రగ్స్ కేసుల నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కేసు విచారణ ఎంతవరకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ కేసుపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన డ్రగ్స్ కేసులపై స్పందించారు. 2017 నాటి కేసు దర్యాప్తులో సినిమా ప్రముఖులు, మరికొందరు ప్రముఖుల పేర్లు వినవచ్చాయని ఆయన గుర్తు చేశారు.

## దేశంలో నకిలీ గాంధీల

# మాటలు ఎవరు నమ్మరు

- బావ, బామ్మర్దులతో అవ్వట్లేదని కేసీఆర్‌ను బయటకు తెచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.
- కేసీఆర్ బయటికి వచ్చిన తెలంగాణ రాజకీయంలో ఎలాంటి ప్రభావం ఉండదని విమర్శించారు.
- డబ్బులు ఉన్నాయి కాబట్టి కేసీఆర్ సభలు పెడుతున్నారని ఆరోపించారు.



హైదరాబాద్, డిసెంబరు 27 : దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు. మహాత్మాగాంధీపై సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే మిగతా..2లో

## రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం... రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!




- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు

## ఉపాధి హామీ రద్దు, నోట్ల రద్దు

# లాంటి మరో విపత్తు

- జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా 'ఉపాధి హామీ బచావో' ఉద్యమం
- కొత్త చట్టం (వీబీ-జీ రామ్ జీ)పై భగ్గుమన్న కాంగ్రెస్
- మోదీ సర్కార్ ప్రజాగ్రహం చూడక తప్పదని ఖర్గే హెచ్చరిక




ఢిల్లీ : కేంద్రంలోని ఎన్?డీఏ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గ్రామీణ పేదలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడంపై ఆయన మండిపడ్డారు. ఇది ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాలపైనా, పేదలపైనా జరిపిన 'విధ్వంసకర దాడి' అని అభివర్ణించారు. నోట్ల రద్దు (డీమోనిటైజేషన్) సమయంలో ప్రధాని ఎలాగైతే ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారో, ఇప్పుడూ అలాగే వ్యవహరించారని రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి వ్యతిరేకంగా జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది.

## బీజేపీ పగ్గాలు నితిన్ నబిన్‌కే - జనవరి 20న అధికారిక ప్రకటన!

- 45 ఏళ్ల వయసులోనే జాతీయ అధ్యక్ష పీఠం - ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం
- దిల్లీకి క్యూ కట్టనున్న రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రులు!



ఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు ముహూర్తం ఖరారైంది! పార్టీ నూతన సారథిగా యువనేత నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తోంది. జనవరి 20వ తేదీ నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, అధికారిక ప్రకటన వెలువరించడానికి అధిష్ఠానం సిద్ధమైందని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువతరానికి పెద్దపీట వేయాలన్న వ్యూహంలో భాగంగా 45 ఏళ్ల నితిన్ నబిన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

జనవరి 15 తర్వాత దిల్లీలో సందడి

'బీజేపీ జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ జనవరి 15 తర్వాత వేగం పుంజుకోనుంది. మిగతా..2లో

## విభేదాల నేపథ్యంలో, చాలాకాలం తర్వాత కాంగ్రెస్ సమావేశానికి శశిథరూర్ హాజరు



ఢిల్లీలో ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరైన శశిథరూర్

వివిధ సందర్భాల్లో కేంద్రం, మోదీపై ప్రశంసలు కురిపించిన శశిథరూర్

పార్టీలో ఉంటూ బీజేపీని పొగడటంపై మండిపడిన కాంగ్రెస్ నాయకులు

ఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ చాలా కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరయ్యారు. ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మిగతా..2లో

## తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదాపై మంత్రి నారాయణ క్లారిటీ




- తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు.
- జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన ఇబ్బందులు ఉండటంతో దీనిపై చర్చించలేదని తెలిపారు.

## కాళేశ్వరంపై చూపిన శ్రద్ధను


# పాలమూరుపై చూపలేదు

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- పదేళ్లలో పరుగులు పెట్టించలేదు
- అందుకే కృష్ణా జలాల్లో 90 టీఎంసీలపై హక్కు పొందలేకపోయాం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే!
- హరీశ్ వల్ల 'కల్వకుర్తి'లో 3 మోటార్లే పనిచేస్తున్నాయి
- డైవర్షన్, కరప్షన్‌లో రేవంత్‌రెడ్డి దిట్ట: కవిత




నాగర్‌కర్నూల్, డిసెంబరు 27 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చూపిన శ్రద్ధను పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై చూపలేదని, కాళేశ్వరం తరహాలో ఈ ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించలేదని ఆరోపించారు. ఈ కారణంగానే కృష్ణా జలాల్లో 90 టీఎంసీల నీటి వాటాపై హక్కును పొందలేకపోయామన్నారు. నిర్దేశించిన కాలంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి ఉంటే కచ్చితంగా తెలంగాణకు 90 టీఎంసీల నీటి వాటా దక్కేదని తెలిపారు. ఈ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లాకు కృష్ణా జలాల వినియోగంలో జరిగిన అన్యాయం.. కాంగ్రెస్ పాలనలోనూ కొనసాగుతోందని ధ్వజమెత్తారు.

## రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే వదిలేది లేదు నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం



- రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారన్న హోంమంత్రి
- రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారని వెల్లడి
- ఇలాగే రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరిక

అమరావతి : రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి అనిత విమర్శించారు. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## కాళేశ్వరంపై చూపిన శ్రద్ధను పాలమూరుపై చూపలేదు

బీఆర్ఎస్ హయాంలో లెక్కలేనంత అవినీతి జరిగిందని ఆరోపించారు. నాటి మంత్రి హరీశ్‌రావు నిర్వాకంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఇప్పటికీ మూడే మోటార్లు పని చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత శనివారం నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో పర్యటించారు. వట్టెం రిజర్వాయర్‌ను పరిశీలించి.. రిజర్వాయర్ సామర్థ్యం, నిర్వాసితులకు అందిన పరిహారంపై ఆరా తీశారు. ఆ తర్వాత నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఎల్లూరులో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వరద జలాల ఆధారంగా నల్లమల సాగర్‌ను నిర్మిస్తున్నామంటూ ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలతో తెలంగాణ ప్రాజెక్టులకు మున్ముందు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో డైవర్షన్ల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి కరప్షన్‌కు తెరలేపుతున్నారని ఆరోపించారు. కొద్దిపాటి నిధులు కేటాయిస్తే పూర్తయ్యే పథకానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్లలో ఈ పథకంలో రెండు తట్టల మట్టి కూడా తీయలేదని దుయ్యబట్టారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై ఛార్జ్‌షీట్... 23 మంది నిందితులు వీరే

ఈ ఘటనకు గల కారణాలను కూడా ఛార్జ్‌షీట్‌లో పొందుపరిచారు. భద్రతా లోపాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. థియేటర్ యాజమాన్యం, నిర్వాహకులు, ప్రైవేటు భద్రతా సిబ్బంది మధ్య సమన్వయ లోపం ఈ దుర్ఘటనకు కారణమని దర్యాప్తులో తేలిందని వెల్లడించారు.

## కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 72 ఏళ్ల నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం బాధాకరమని అన్నారు. ఒకసారి కాలు విరిగినందుకు సంతోషిస్తారు... మరోసారి, మరణించాలని శాపనార్థాలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఒక భాష మాత్రమే వచ్చని, తనకు మూడు భాషలు వచ్చని, తాను తలుచుకుంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగులో మాట్లాడగలనని అన్నారు. అయితే, తన తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం, ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవం కారణంగా తాను విమర్శించదలచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓటమి పాలైన వారికి, పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార పార్టీకి ఓటు వేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఓటర్లు భావిస్తారని, కానీ తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధించారని ఆయన కొనియాడారు.

## భక్తులకు టీటీడీ అలర్ట్.. వైకుంఠ ద్వార దర్శనాలపై కీలక ప్రకటన

టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామన్నారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

### భక్తుల కొరకు మొబైల్ వాటర్ డ్రమ్స్, మొబైల్ ఫుడ్ వ్యాన్లు

చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు. భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించుకునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లతో పాటు ప్రధానమైన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మరు

కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇవాళ (శనివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు రఘునందన్ రావు.

ఇదెక్కడి సంస్కృతి..

'తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు. ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు , కంప్యూటర్ ఆపరేటర్‌లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రూపాయి అందడం లేదు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో అది చూసుకోండి' అని రఘునందన్ రావు విమర్శించారు.

కేసీఆర్‌తో ఎలాంటి ప్రభావం ఉండదు..

బావ, బామ్మర్దులతో అవ్వట్లేదని కేసీఆర్‌ను బయటకు తెచ్చారు. కేసీఆర్ బయటకు వచ్చిన తెలంగాణ రాజకీయంలో ఎలాంటి ప్రభావం ఉండదు. డబ్బులు ఉన్నాయి కాబట్టి సభలు పెడుతున్నారు. డబ్బులు పెట్టిన జూబ్లీహిల్స్ , కంటోన్మెంట్‌లో ఏమి జరిగిందో అదే అవుతాది తప్ప ఒరిగేదేమీ లేదు. ఇంట్లో పంచాయితీతో బీఆర్ఎస్ ప్రమాదంలో పడింది. అందుకే కేసీఆర్‌ను బయటకు తెచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాతో చెప్పిన మాటలు నిజం. మా నాయకుడు మాతో మాట్లాడితే దానికి బ్రేకింగ్‌లు, ట్రోలింగ్‌లు ఎందుకు..?. మోదీ తమను ఒక్కసారి మజ్లిస్‌తో కంపేర్ చేయడం అనేది వాస్తవం. మా లీడర్ల ఇంట్లో మేము భోజనానికి వెళ్తే తప్పు ?. ఎంపీ అరవింద్ కొత్త ఇల్లు కట్టారని.. భోజనానికి పిలిచారు. అలా ఏదైనా వేడుక ఉంటే అందరం కలుస్తాం' అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదాపై మంత్రి నారాయణ క్లారిటీ

అమరావతి,డిసెంబరు 27 : తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ (వీఱఅఱరవతీ చీుతీుఎఱఅ) క్లారిటీ ఇచ్చారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు మంత్రి నారాయణ. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారాయణ. ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్‌లో 42మంది మార్పులు కోరారని తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్ మార్చుకోవాలనుకునే అన్నదాతలు దరఖాస్తు చేసుకుంటే వాటిని మారుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## డ్రగ్స్ నిర్మూలనకు అకుల్ సబర్వాల్ వంటి అధికారి అవసరమన్న బండి సంజయ్

నాడు వారిని విచారించినప్పుడు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా వినవచ్చాయని అన్నారు. ఇందుకు సంబంధించి ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే వాస్తవాలు బహిర్గతం కాకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్... అకున్ సబర్వాల్‌ను హఠాత్తుగా బదిలీ చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఈ ఆధారాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని కోర్టు ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. ఆధారాలను, వీడియో, ఆడియో స్టేట్‌మెంట్ రికార్డులను నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని, ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన సంవత్సరం, పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. జీరో డ్రగ్స్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది లంచాలకు మరిగి డ్రగ్స్ వ్యాపారులతో రాజీపడ్డారనే విశ్వసనీయ సమాచారం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలనుకుంటే అకున్ సబర్వాల్ లాంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో ఒకసారి చర్యలు తీసుకున్నంత మాత్రాన, తీసుకుంటామని చెప్పినంత మాత్రాన డ్రగ్స్ నిర్మూలన జరగదని అన్నారు. డ్రగ్స్ కేసులో పారదర్శక, వేగవంతమైన విచారణను డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే వదిలేది లేదు - నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

ంతు బలులు చేసి ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. జంతుబలులతో రక్తాభిషేకం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో పలుచోట్ల ఆ పార్టీ నేతలు మూగజీవాల్ని బలి ఇచ్చి చేసిన రక్తాభిషేకంపై మండిపడ్డారు. రోడ్లపైకి వచ్చి కత్తులు పట్టుకుని తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. రక్తాభిషేకం చేసిన వాళ్లంతా కటకటాల్లో ఉన్నారని చెప్పారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ శ్రేణులు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

### రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే వదిలేది లేదు - నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం : హోం మంత్రి అనిత

ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ : రాజకీయ ముసుగులో యువత భవిష్యత్తును నాశనం చేయాలనుకుంటున్న జగన్ అసలు మనిషేనా అని హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ అని జగన్ గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జంతు బలిలో పాల్గొన్నవారు, కత్తులు పట్టి రోడ్డు ఎక్కినవారంతా ఈరోజు రిమాండ్?లో ఉన్నారని హోంమంత్రి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తామంటే అరికట్టేందుకు పోలీస్ శాఖ సైతం తేల్చుకునేందుకు సిద్ధంగా ఉందని తేల్చిచెప్పారు.

ఆడపిల్లల జోలికి వస్తే అంతే : గతంలో మాదిరి నిందితులకు



ముసుగు వేయకుండా వారిని అందరి ముందు బహిర్గతం చేస్తామని మంత్రి అనిత వెల్లడించారు. ఆడపిల్లల జోలికి వస్తే రోడ్డుపై నడిపించి స్టేషన్?కు తీసుకెళ్తామని హెచ్చరించారు. శృతి మించి ప్రవర్తిస్తే రాష్ట్ర బహిష్కరణకు వెనుకాడమని వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్ సినిమా చూసినట్లుగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు ఉన్నాయని, నేతల్ని ఉన్మాదుల్లా ఆపార్టీ నాయకుడు ఎలా తయారు చేస్తున్నాడో ప్రజలు గమనించాలని సూచించారు. జగన్ ఆదేశాలతోనే ఈ తరహా కార్యక్రమాలు జరిగాయా? అని మంత్రి అనిత ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీని కాలుతో తన్నే ఉన్మాదుల్ని ఏమనాలని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం అడ్డంపెట్టుకునే చేసే కుట్రలు స్పష్టమవుతున్నాయని తెలిపారు. అధికారంలో ఉండగా గంజాయ్?ని ప్రోత్సహించిన జగన్ యువత భవిష్యత్తుని నాశనం చేశారని అనిత ఆక్షేపించారు. తాజా వికృత చేష్టలతో 18ఏళ్ల లోపు యువత జీవితాల్ని నాశనం చేయటమే జగన్ పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. " బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరం. వైఎస్సార్సీపీ నేతలు అనేకచోట్ల జంతుబలులు చేసి ఉన్మాదం చాటుకున్నారు. తమ పార్టీ నేతలు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పలేదు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా?. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణం. రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారుచేస్తున్నారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలి. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టినవారు మీ పిల్లల్ని రక్షిస్తారా?. పిల్లలు రోడ్డుపైకి వచ్చి నరుకుతాం, చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని చెప్పలేరా జగన్. జగన్ అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా?. నేరాలు ప్రోత్సహించే పరిస్థితి నీది, వాటిని అరికట్టే బాధ్యత మాది. రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే ఎవరినీ వదిలేది లేదు. ఫ్లెక్సీలపై రక్తం చల్లినవారందరినీ అరెస్టు చేశాం. నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతాం." - హోంమంత్రి వంగలపూడి అనిత రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా సైకో చర్యలు : తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తుపై ఆలోచన చేయాలని మంత్రి సూచించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు కత్తులు పట్టుకుని రోడ్డెక్కుతుంటే తప్పు అని చెప్పేందుకు కూడా మనసు రాలేదా? అని నిలదీశారు. జగన్ పుట్టినరోజు నాడు వైఎస్సార్సీపీ వికృత చేష్టలు మానవత్వం ఎటు పోతోందో అనే రీతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ముసుగులో వైఎస్సార్సీపీ సైకోలు చేపట్టే చర్యలు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా ఉందని మండిపడ్డారు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు, జంతు బలులపై హోంమంత్రి అనిత వీడియో విడుదల చేశారు.

# ఉపాధి హామీ రద్దు, నోట్ల రద్దు లాంటి మరో విపత్తు

మొదటి పేజీ తరువాయి

నోట్ల రద్దులాంటి విపత్తు

శనివారం దిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. "ప్రధాని మోదీ ఒక్క చేత్తో ఎంజీనరేగా నాశనం చేశారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు ఆయన తన మంత్రివర్గ సహచరులను (కేబినెట్) కూడా సంప్రదించలేదు. అసలు విషయాన్ని అధ్యయనం చేయకుండానే పాత చట్టాన్ని రద్దు చేశారు. ఇది కచ్చితంగా నోట్ల రద్దు లాంటిదే. డీమోనిటైజేషన్ దేశాన్ని ఎలా దెబ్బతీసిందో, ఈ నిర్ణయం కూడా పేదలను, రాష్ట్రాలను అలాగే దెబ్బతీస్తుంది" అని రాహుల్ ధ్వజమెత్తారు.

రాష్ట్రాలపై దాడి

యూపీఏ హయాంలో తెచ్చిన ఉపాధి హామీ పథకం కేవలం ఒక పని కల్పించే పథకం మాత్రమే కాదని రాహుల్ గుర్తు చేశారు. "అది ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన ఒక అభివృద్ధి చట్టం. అలాంటి హక్కుల ఆధారిత చట్టాన్ని రద్దు చేయడం అంటే, దేశ సమాఖ్య స్ఫూర్తిపై దాడి చేయడమే. ఇది రాష్ట్రాల హక్కులను కాలరాయడమే. ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం. విపక్షాలన్నీ మాకు మద్దతుగా నిలుస్తాయని నమ్ముతున్నాను" అని రాహుల్ స్పష్టం చేశారు.

జనవరి 5 నుంచి 'ఉపాధి హామీ బచావో'

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కేంద్రంపై నిప్పులు చెరిగారు. "మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీని పర్యవసానాలను ప్రభుత్వం కచ్చితంగా ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ చట్టం పేదలను అణిచివేయడానికి తెచ్చిందే తప్ప, వారికి మేలు చేయడానికి కాదు. అందుకే జనవరి 5వ తేదీ నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'ఉపాధి హామీ బచావో అభియాన్' (ఉపాధి హామీ రక్షణ ఉద్యమం) చేపడుతున్నాం. వీధుల్లోనూ, పార్లమెంటులోనూ దీనిపై పోరాడుతాం" అని ఖర్గే ప్రకటించారు.

రాష్ట్రాలకు కొత్త భారం

కొత్తగా తెచ్చిన 'వీబీ-జీ రామ్ జీ' చట్టంలోని నిబంధనలను ఖర్గే తప్పుబట్టారు. "ఈ కొత్త చట్టం ప్రకారం కేంద్రం, రాష్ట్రాల మధ్య నిధుల వాటా విధానం మారింది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. రాష్ట్రాలను సంప్రదించకుండానే కేంద్రం ఈ ఏకపక్ష నిర్ణయం తీసుకుంది" అని ఖర్గే విమర్శించారు. ఉపాధి హామీ అనేది రాజ్యాంగం కల్పించిన 'పని హక్కు' అని, దాన్ని లాక్కోవడం



దారుణమని ఆయన అన్నారు.

అసలేంటి ఈ కొత్త చట్టం?

20 ఏళ్లుగా అమల్లో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఆమోదించింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కార్మికులకు 125 రోజుల వేతనంతో కూడిన పని దినాలను కల్పిస్తారు. అయితే పాత చట్టంలోని అనేక హక్కులను ఇందులో తొలగించారని, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# బీజేపీ పగ్గాలు నితిన్ నబిన్‌కే - జనవరి 20న అధికారిక ప్రకటన!

మొదటి పేజీ తరువాయి

జనవరి 15 తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులకు ఢిల్లీ రావాలని పిలుపు వెళ్లనుంది. జనవరి 18 నుంచి 20 మధ్య మూడు రోజుల పాటు ఎన్నికల తంతు జరగనుంది. జనవరి 20వ తేదీన కొత్త అధ్యక్షుడిగా నితిన్ నబిన్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది' అని పార్టీ వర్గాలు తెలిపాయి.

### మోదీ, షా సంపూర్ణ మద్దతు

నితిన్ నబిన్ అభ్యర్థిత్వానికి పార్టీ అగ్రనేతల పూర్తి మద్దతు లభించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన నామినేషన్ పత్రాలపై స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతకం చేయనున్నారని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ప్రతిపాదకుడిగా సంతకం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ ముఖ్య నేతలు ఆయనకు మద్దతు తెలపనున్నారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర అధ్యక్షులు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసి నితిన్ నబిన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తారు. మరో సెట్ నామినేషన్ పత్రాలను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాఖలు చేస్తారని స్పష్టం చేశాయి.

సంస్థాగత ఎన్నికలు పూర్తి

జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు ముందు జరగాల్సిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నిబంధనల ప్రకారం సగానికి పైగా రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావాలి. దేశవ్యాప్తంగా ఉన్న 37 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు గాను, ఇప్పటికే 29 చోట్ల అంతర్గత ఎన్నికలు పూర్తయ్యాయి. మెజారిటీ రాష్ట్రాల్లో ప్రక్రియ ముగియడంతో జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమమైంది. మిగిలిన రాష్ట్రాల్లోనూ ప్రక్రియ వేగంగా సాగుతోంది.

### ఏకగ్రీవమే, పోటీ లేదు!

బీజేపీ సంప్రదాయం ప్రకారం అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవంగానే జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. అధ్యక్ష పదవికి నితిన్ నబిన్ ఒక్కరే నామినేషన్ వేసే అవకాశం కనిపిస్తోందని, వేరే ఎవరూ పోటీలో ఉండే అవకాశం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేపీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ (రిటర్నింగ్ అధికారి) కె. లక్ష్మణ్ నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల పరిశీలన అనంతరం నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జనవరి 20న అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. ఈ ఘట్టానికి సాక్షులుగా నిలిచేందుకు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, రాష్ట్ర అధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు వెళ్లాయి.

యువ నాయకత్వానికి పట్టం

నితిన్ నబిన్ వయసు కేవలం 45 ఏళ్లు మాత్రమే. ఇంత చిన్న వయసులో జాతీయ పార్టీ పగ్గాలు చేపట్టడం విశేషం. పార్టీని భవిష్యత్తు కోసం సిద్ధం చేయడంలో భాగంగానే యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. యువతకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్న సంకేతాలను దీని ద్వారా బీజేపీ పంపుతోంది. సీనియర్ల అనుభవం, యువకుల ఉత్సాహంతో పార్టీని ముందుకు నడిపించాలన్నదే అధిష్ఠానం యోచన.

### 2029 ఎన్నికలే లక్ష్యం

కొత్త అధ్యక్షుడి పదవీ కాలం, భవిష్యత్ కార్యాచరణపై కూడా స్పష్టత వచ్చింది. నితిన్ నబిన్ పదవీ కాలం జనవరి 2026 నుంచి ప్రారంభమై జనవరి 2029 వరకు ఉంటుంది. సాధారణంగా అధ్యక్ష పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. అయితే 2029లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయన పదవీ కాలాన్ని 2029 తర్వాత కూడా పొడిగించే అవకాశం ఉందని సమాచారం.

# జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష - 31న తుది నోటిఫికేషన్!

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం, నేటితో గడువు ముగుస్తుంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతారాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు రాగా ప్రభుత్వం వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుంది. మార్పులు చేర్పుల తర్వాత ప్రభుత్వం డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది. గ్రేటర్ విజయవాడ, తిరుపతి వాయిదా : మరోవైపు గ్రేటర్ విజయవాడ, తిరుపతి ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జనగణన ముందు విలీనానికి ఇబ్బందులు ఉన్నాయని వాటి ఏర్పాటును వాయిదా వేశారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ, గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడలకు సంబంధించి



కొన్ని ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డిలిమిటేషన్ చెయ్యకూడదని కేంద్ర ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను వాయిదా వేయాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చ జరిగిందని మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకుంటామని వివరించారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్?లో 42మంది రైతులు మార్పు కోరారన్న మంత్రి, రిటర్నబుల్ ప్లాట్ మార్చుకోవాలనుకునే రైతులు దరఖాస్తు చేసుకుంటే అవి మారుస్తామని స్పష్టం చేశారు. జరీబు, నాన్ జరీబు భూముల పై రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని వెల్లడించారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్?కు ఆదేశాలు ఇచ్చామని మంత్రి నారాయణ వెల్లడించారు. గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించనున్నారని, జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన ఇబ్బందులు ఉండడంతో సీఎం సమావేశం వాయిదా వేశారని మంత్రి తెలిపారు.

# విభేదాల నేపథ్యంలో, చాలాకాలం తర్వాత కాంగ్రెస్ సమావేశానికి శశిథరూర్ హాజరు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శశి థరూర్ కూడా హాజరయ్యారు. గతంలో పలు సందర్భాల్లో ఆయన కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దాంతో కాంగ్రెస్ హైకమాండ్ కు, థరూర్ కు మధ్య దూరం పెరిగింది. ఆయన కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు దూరంగా ఉన్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్' ర్యాలీకి శశి థరూర్ గైర్హాజరయ్యారు. అంతేకాకుండా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీల సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. ఇటీవల తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడంపై ఆయన స్పందించిన తీరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఆగ్రహం తెప్పించింది. కేరళ రాజధాని రాజకీయ రంగంలో ఒక ముఖ్యమైన మార్పును సూచించే బలమైన ప్రదర్శన అని, తిరువనంతపురంలో బీజేపీ సాధించిన చారిత్రాత్మక పనితీరును గుర్తించాలంటూ ఆయన పేర్కొన్నారు. వివిధ సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని, మోదీని ప్రశంసించడం కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం నచ్చలేదు. దీంతో ఆయన వ్యవహార శైలిపై తొలుత మౌనంగా ఉన్న



పార్టీ నాయకులు, ఆ తర్వాత మాత్రం ఆయనపై తీవ్రంగా స్పందించారు. ఆయన సిద్ధాంతాలు వేరుగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానం ఆయన తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నప్పటికీ, అగ్రస్థాయి నాయకులు ఎవరూ నేరుగా ఆయనపై స్పందించలేదు. ఈ నేపథ్యంలో నేటి సీడబ్ల్యూసీ సమావేశానికి శశి థరూర్ హాజరు కావడం చర్చనీయాంశమైంది.

# దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే ...





**అక్షర విజేత: హన్మకొండ/నడికూడా :** పరకాల ఎమ్మెల్యే రేవూరి నడికూడా మండల ముస్తాలపల్లి గ్రామ ఖాజా ఖాద్రి దర్గా ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం చాధర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... దర్గాకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని,ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి,దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం ముస్తాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ ఇవం హరిత్ విద్యాలయ రేటింగ్ రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ ని శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

తెలంగాణ బాగు కోసం ఎంతవరకైనా పోయే వ్యక్తి కెసిఆర్

మూసి సుందరీ కరణ కోసం గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి

కాలేశ్వరం ను పూర్తిచేసిన ఘనత కెసిఆర్ కె దక్కుతుంది

అధ్వానంగా మారిన ప్రభుత్వ దవాఖానలు

వికారాబాద్ జిల్లాను పట్టించుకోని ముఖ్యమంత్రి, శాసనసభాపతి

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్, మంచి రెడ్డి కిషన్ రెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ బాగు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతవరకైనా పోతాడని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ధవాఖానలు అధ్వానంగా తయారయ్యాయని మండిపడ్డారు. డయాలసిస్ సెంటర్లో విద్యుత్ పోతే జనరేటర్ ను ఏర్పాటు చేయాలనే సోయి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని అన్నారు. మూసి సుందరీకరణ కోసం గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి మూసి జన్మస్థలమైన వికారాబాద్ లో డ్రైనేజీ నీళ్లు కలవడం ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేరని ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా కేంద్రం సమస్యల వలయంలో చిక్కుకుందని అన్నారు. రాష్ట్రంలో ఎవ్వరిని అడిగిన కేసీఆర్ ప్రభుత్వమే బాగుండేదని చెప్తున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడంలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర విద్యా మౌలిక కల్పన అధికారి నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పడగల అశోక్,మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి,వికారాబాద్ మండల అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, ధరూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువ నాయకులు సుభాన్ రెడ్డి, మంచన్పల్లి సురేష్, తలారి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సేవలు మరువలేనివి

బదిలీగా వెళుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కు వీడ్కోలు పలికిన

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** చాలాకాలంగా జిల్లా ప్రజలతో మంచి సంబంధాలతో ఉన్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కీ ఎలక్షన్ కమిషన్ లోని సెక్రటరీగా ప్రమోషన్ రావడంతో ఇక్కడి నుంచి బదిలీ అవుతున్న సందర్భంగా శనివారం మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ తన క్యాంప్ ఆఫీసులో సాదరంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ జిల్లాలో రెవెన్యూ సమస్యలకు పరిష్కరించుటలో గొప్పగా కృషి చేశారని కొనియాడారు. ఇలాంటి అధికారి మన జిల్లా నుంచి వెళ్లిపోవడం జిల్లాకు కొద్దిగా లోటు అని చెప్పొచ్చనీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా ప్రజలను మర్చిపోలేనని గుర్తుండిపోయే విధంగా జిల్లా ప్రజలతో నాకు అనుబంధం ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపిన అదనపు కలెక్టర్



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పనిచేయడం వల్ల ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాష్ట్ర ఎన్నికల కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా రెవెన్యూ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ,ఉద్యోగ బాధ్యతలలో భాగంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించాలన్నారు. బదిలీపై వెళ్తున్న లింగ్యా నాయక్ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపారని కలెక్టర్ తెలిపారు. అధికారుల దృష్టిలో మానవత్వం ఉన్న వ్యక్తిగా, మృదు స్వభావిగా, సౌమ్యులుగా గుర్తింపు తెచ్చుకోవడం అంటే లింగ్యా నాయక్ కలుపుగోరుతనానికి నిదర్శనమని కలెక్టర్ కొనియాడారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధ్యాయనం చేసి పరిష్కరించడంలో తన కృషి ఎంతో ఉందని కలెక్టర్ అన్నారు. బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ,వికారాబాద్ జిల్లాలో పనిచేయడం వల్ల మంచి అనుభూతిని పొందానన్నారు. ఈ ప్రాంత వాతావరణం అనారోగ్యానికి గురికాకుండా సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని నాయకులు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించడం వల్ల ఉద్యోగ ధర్మాన్ని కూడా ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించగలిగానని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అందరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళితే సమస్యల పరిష్కారం సులువుగా అవుతుందని ఆయన అన్నారు. వీడ్కోలు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిబిసిడిఓ కమలాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుల సస్పెండ్

కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు మాన్ సింగ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని దోర్నాల గ్రామ కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ నుండి సస్పెండ్ అయిన వారిలో భీమ్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్ రెడ్డి, హరిజన బాలరాజ్, షేక్ నజీర్ ఉన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థికి ప్రచారం చేసినందుకు వీరిపై వేటు వేసినట్లు కాంగ్రెస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు మాన్ సింగ్ తెలిపారు.

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం







రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి.

రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.

**అక్షర విజేత ఏదులాపురంమున్సిపాలిటీ:-** ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రెయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా



పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శివ సాయి చెన్నై అయ్యంగార్స్ బేకరీ ప్రారంభం

ప్రారంభించిన సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం శివ సాయి చెన్నై అయ్యంగార్స్ బేకరీ ఘనంగా ప్రారంభమైంది. ఈ బేకరీని గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ఇలాంటి వ్యాపారాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. గ్రామంలో ఇలాంటి వ్యాపారాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. బేకరీ ఓనర్ సంతోష్ మాట్లాడుతూ, ప్రజల ఆదరణతో వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ, ఉత్తమ నాణ్యతతో సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల చంద్రయ్య, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ్, వార్డు సభ్యులు పాతకోట లింగారెడ్డి, మామిడి సీత, గట్టికొప్పల లక్ష్మారెడ్డి, గుండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండకు నూతన పీఏసీఎస్ ఏర్పాటు చేయాలి

డీసీసీబి చైర్మన్‌కు వినతిపత్రం




**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట :** జిల్లాసూర్యపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామాన్ని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నుంచి వేరు చేసి, వెలిదండకు ప్రత్యేకంగా నూతన పీఏసీఎస్ ఏర్పాటు చేయాలని మాలిదశ ఉద్యమ కారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరావు, వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్యలు డీసీసీబి చైర్మన్‌ను కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెలిదండ గ్రామంలో రైతుల సంఖ్య అధికంగా ఉండటంతో పాటు సాగుభూమి విస్తీర్ణం కూడా ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం రాయినిగూడెం పీఏసీఎస్ పరిధిలో ఉండటంతో రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు సకాలంలో అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెలిదండకు ప్రత్యేకంగా నూతన పీఏసీఎస్ ఏర్పాటు చేస్తే రైతులకు అవసరమైన సేవలు సులభంగా అందడంతో పాటు వ్యవసాయాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. గ్రామ రైతుల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే నూతన సొసైటీ మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న, బెల్లమకొండ రఘు, కందుల వినోద్ పాల్గొన్నారు.

# పాడిచన్ పల్లిలో 5 వార్డులలో ఐదు బోర్లను వేయించిన సర్పంచ్-పాలకవర్గం

ఇచ్చిన హామీని నెరవేర్చారు



**అక్షరవిజేత, పాపన్నపేట :** పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఐదు వార్డులలో ఐదు త్రాగునీటి బోర్లను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎర్ర వెంకయ్య ఉపసర్పంచ్ బొగ్గారి సంతోష్ రెడ్డి పంచాయతీ వార్డు సభ్యులు పాలకవర్గం వేయించి హామీని అమలు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పొడిచన్ పల్లి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి 1,4,5,8,12 వార్డులలో 5 బోర్లు వేశారు. ఈ కార్యక్రంలో సర్పంచ్ ఎర్ర వెంకయ్య, ఉప సర్పంచ్ బొగ్గారి సంతోష్ రెడ్డి,నాయకులు రజినీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ నారని భూమి రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, బాగారెడ్డి, మోతె రాజు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో రెండు ఏటీఎంలలో చోరీ

42 లక్షల అపహరణ

ఘటన స్థలాన్ని ఇన్ చార్జి పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో శనివారం తెల్లవారుజామున రెండు ఏటియంలలో దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారు. రూ.42 లక్షల నగదు చోరీ చేశారు. నగరంలోని వర్నిరోడు లోని ఎస్ బి ఐ బ్యాంకు ఏటీఎంలో చోరీకి పాల్పడ్డారు. వర్ని రోడ్డు ఎస్ బి ఐ ఏటీఎం లో తెల్లవారుజామున 3.10 నిమిషాలకు ఎంటియంలో ప్రవేశించి గ్యాస్ కట్టర్ తో కోసి రూ.15 లక్షల నగదు చోరీకి పాల్పడ్డారు. కార్ లో వచ్చిన 5గురు అగంతక ముఠా ఈ దొంగతనాలకు పాల్పడ్డారు. శనివారం తెల్లవారుజామున 3.22 నిమిషాలకు గ్యాస్ కట్టర్ లతో నగరంలోని హైదరాబాద్ రోడ్డులోని బ్యాంకు కాలనీ( పాంగ్రా) లోని డి సి బి బ్యాంక్ ను కొల్లగొట్టారు. అందులో 27 లక్షల నగదు వరకు ఉండగా గ్యాస్ కట్టర్ లతో కోసి చోరీకి పాల్పడ్డారు. సంబంధిత ప్రాంతంలో ఉన్న సిసి టివి పుటేజీ ను పరిశీలిస్తున్నారు. అంతర్ రాష్ట్ర ఎటిఎంలలో చోరీకి పాల్పడే ముఠా పని అని అనుమానిస్తున్నారు. చోరి అనంతరం సంబంధిత ముఠా కార్ లో మాధవ నగర్ వైపు వెళ్లినట్టు తెలిసింది. ఘటన స్థలాన్ని ఇన్ చార్జి పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర శనివారం నిజామాబాద్ డిసీపీ బస్వారెడ్డి, ఎసిపీ రాజా వెంకట్ రెడ్డి, నాల్గవ టౌన్ ఎస్ హెచ్ ఓ సతీష్, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ స్థానిక ఎస్ఐల పరిశీలించారు. ఎటిఎంలలో చోరిలకు పాల్పడిన ముఠా కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రత్యేక టీంలను రంగంలోకి దించారు. రహదారులపై ఉన్న పోలిస్ స్టేషన్ లకు సంబంధిత కార్ అచూకి కోసం తనిఖీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. పకడ్బందింగా రెక్కి అనంతరం ముఠా చోరీలకు పాల్పడిందని అనుమానిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ సేకరణ, ఏటీఎం లోపలి, బయట పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను సేకరించి విశ్లేషణ చేయాలని ఆదేశించారు. పలు ఏటీఎంలలో చోరీలకు పాల్పడ్డ నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.

**ఐదు ప్రత్యేక బృందాల ఏర్పాటు..**

ఏటీఎంల చోరీ నిందితులను పట్టుకునేందుకు క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీస్స్టేషన్ల సిబ్బందితో కలిపి ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ముఖ్యంగా ఏటీఎంలు, బ్యాంకులు, జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు.

# జర్నలిస్టు కు అన్యాయం చేస్తే సహించేది లేదు

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

జీవో 252 ను సవరించాలని కలెక్టర్ కు వినతి





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్రంలోని పదివేల మంది జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, అటువంటి జీవోను తక్షణమే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ లకు సంబంధించి జారీ చేసిన జీవో 252 ను సవరించాలని పాత జీవోను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టి యు డబ్ల్యూ జె (టి జే ఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల జారీ చేసిన జీవో ఫలితంగా రాష్ట్రంలో పదివేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందకుండా పోయే ప్రమాదం ఉందని, పాత జీవో వల్ల వేలాదిమంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు సక్రమంగా అందాయ అని, జర్నలిస్టుల మధ్య బేధాభిప్రాయాలు చూపిస్తూ అక్రిడేషన్లకు కోత విధించే విధానం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేసే వారిని, ప్రస్తుతం జీవో నెం. 252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం బాధాకరం అన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కోత విధించడం ఆవేదన కలిగిస్తుందన్నారు. అలాగే, ప్రసారాలు జరుగుతున్న ప్రతి జిల్లాలో గతంలో 4 అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, ఇప్పుడు ఒకే జిల్లాలో కేవలం 2 అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని పేర్కొనడం అనేక మంది జర్నలిస్టుల పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంతి రెడ్డి, కె . హరీష్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, తదితరులు మాట్లాడుతూ.. ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోందని,ఇది ప్రభుత్వ ప్రతిష‘కు భంగం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. తక్షణమే 252 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు జర్నలిస్టుల బ ృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, మందటివెంకటరమణ,కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు నేతలు శ్రీధర్ శర్మ, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, పానకాల రావు, జీవన్ రెడ్డి, కరీష అశోక్, తిరుపతిరావు, జై కిసాన్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, నరేష్ ,రోజా, మోహన్, కళ్యాణ్, నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, వి5యాదగిరి, హుస్సేన్, శంకర్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, మహేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మన రాష్ట్రంలోని జర్నలిస్టులకే అత్యధిక అక్రిడిటేషన్ కార్డులు అందిస్తున్నాం

కొత్త జీఓలో ఏమైనా మార్పులు అవసరమైతే సరిచేస్తాం

ఫీల్డ్, డెస్క్ మీడియాలకు ఇచ్చే

కార్డుల మధ్య ఎలాంటి వివక్ష ఉండదు

అందరికీ సమాన సౌకర్యాలు కల్పిస్తాం.

ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్)వినతికి మంత్రి పొంగులేటి హామీ.





**అక్షర విజేత ఖమ్మం :-** దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అత్మధిక అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టులకు అందిస్తున్నామని, ఇది తమ ప్రభుత్వ బాధ్యత అని రెవెన్యూ, గ ృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రభుత్వం జారీ చేసిన 252 జీఓను సవరించాలని కోరుతూ ఖమ్మంరూరల్ మండలం తరుణిహాట్‌లో మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జర్నలిస్ట్ సంఘం నేతలతో మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీఓలో ఎక్కడైనా పొరపాట్లు ఉన్నా, మార్పులు అవసరమనిపించినా వెనుకడుగు వేయకుండా సరి చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఫీల్డ్ మీడియా వారికి, డెస్క్‌కు ఇచ్చే కార్డుల మధ్య ఎలాంటి వివక్ష, తేడా ఉండదని స్పష్టం చేశారు. డెస్క్ కార్డులున్న వారికి కూడా మీడియా కార్డులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయంలో జర్నలిస్టుల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సానుకూలంగా నిర?యం తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికలకు అక్రిడిటేషన్ కార్డుల కేటాయింపు తగ్గిందని చెబుతున్నారని, దీనిని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, కె . హరీష్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్,మందటి వెంకటరమణ, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పాలేరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నంద్యాల ఉపేందర్, ఉపాధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు, కోశాధికారి గురుమూర్తి, , జర్నలిస్టు నేతలు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, పానకాల రావు, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, , జై తెలంగాణ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, కూ రపాటి నరేష్ ,నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, ఉపేందర్, వి5యాదగిరి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించా



ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఏడుపాయల వనదుర్గాభవానీ మాతను ప్రార్థించానని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. శనివారం పాపన్నపేట మండలంలోని ఏడుపాయల దుర్గాభవాని మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. చైర్మన్ కు ఆలయ ఈఓ చంద్రశేఖర్, పురోహితులు పూర?కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గరగుడిలో వనదుర్గా మాత కు బక్కి వెంకటయ్య అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ చైర్మన్ వెంకటయ్య కు శాలువా పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరంలో మరింత ఆనందంగా ఉత్సాహంగా ఉంటూ ప్రజల కోరికలు నెరవేరాలని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్, ఆలయ ఈవో చంద్రశేఖర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సహకారంతో శివంపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం!

సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్!!





**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ శివంపేటలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త సహకారంతో గ్రామంలోని అన్ని వార్డులను త్వరలోనే అభివ ృద్ధి చేస్తామని శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అన్నారు. అందులో భాగంగా మూడవవార్డులో రహదారులు చెత్తాచెదారంతో నిండిపోగా జెసిబి తో క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామాగౌడ్ , 3వ వార్డు సభ్యుడు పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య,నాలుగవ వార్డు సభ్యురాలు కమలాయగారి మల్లేశ్వరి నర్సింలు, మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచగౌడ్, వంజరి కొండల్ ముయ్యడి సింహం రవినాయక్ వెంకటేష్ దొడ్ల అశోక్ గ్రామస్తులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాలనీల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

బైరి నవీన్ ఆధ్వర్యంలో..





**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ పరిధిలోని వాంపుగూడ గౌరినాథ్‌పురం ప్రాంతంలో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ యూజీడీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివ ృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలనీల్లో డ్రైనేజ్, రోడ్లు, తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు నిరంతరం క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్‌తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు క ృషా?రెడ్డి, రమేష్ బాబు, క ృష? గౌడ్, రాజేందర్, శాంతన్, దేవేందర్, వెంకట్ నారాయణ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంద్రయ్య, గిల్బర్ట్, మహేష్, మల్లారెడ్డి, కొండల్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పిల్లి సాయిరాం, రాజు గౌడ్, క ృష?, శివ, శివలింగం, నర్సింహ, కాశీనాథ్, సతీష్, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఏడుపాయలలో టెండర్ల ద్వార రూ.2.01 కోట్ల ఆదాయం





**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి టెండర్ ల ద్వార రూ.2.01కోట్ల ఆదాయం వచ్చింది. శనివారం దేవస్థానం నందు దేవస్థానం కార్యాలయంలో కార్యనిర్వాహణాధికారి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు రావికోటి శంకర్ శర్మ ల ఆధ్వర్యంలో సీల్ టెండర్లు, బహిరంగ వేళములు నిర్వహించారు. దేవస్థానం వద్ద కొబ్బరికాయలు విక్రహించుకునే హక్కు టెండర్ ను రూ. 1 కోటి 10 లక్షల 30 వేలకు దరంకర్ లింగోజీ మెదక్ దక్కించుకున్నారు. దేవస్థానం వద్ద అమ్మవారి ఒడిబియ్యం ప్రోగుచేసుకునే హక్కు టెండర్ ను రూ. 91 లక్షలకు జనార్ధన్ రెడ్డి ఎల్లాపూర్ దక్కించుకున్నారు. మిగతా టెండర్లు దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు కు సరైన వేలం పాట రానందున వాయిదా వేశారు. జాతరలో ఎంటర్టైన్మెంట్ అండ్ ఎగ్జిబిషన్ నిర్వహించుకునే హక్కు వేలం పాటలో ఎవరు పాల్గొనందున వేళమును వాయిదా వేశారు. కొబ్బరికాయలు, ఒడిబియ్యం టెండర్ ల ద్వార రూ. 2 కోట్ల, లక్ష ముప్పై వేల రూపాయల ఆదాయం సమకూరింది.

# విద్యార్థులకు కెరీర్ చాట్ అందజేత



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు, బీసీ యువజన విభాగం మండల అధ్యక్షులు భూమల్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ కెరీర్ చార్ట్‌ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భూమల్ల ప్రశాంత్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు దండు వినోద్ స్థాపించిన వీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, 10వ తరగతి విద్యార్థులకు వారి భవిష్యత్‌కు దిక్సూచిగా నిలిచే విధంగా ఒక కెరీర్ చార్ట్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు,ఈ కెరీర్ చార్ట్‌లో 10వ తరగతి పూర్తి చేసిన అనంతరం నుంచి పీజీ స్థాయి వరకు అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, వాటిలో చేరేందుకు అవసరమైన అర్హతలు, ప్రవేశ విధానాలు తదితర అంశాలను స్పష్టంగా వివరించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్,గ్రామ ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్, వార్డు సభ్యులు రాగెల్ల అనిల్, బీసీ గ్రామ అధ్యక్షుడు జంగిటి అజయ్, కనకరావు, అనిల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు నట్టల మందు పంపిణీ



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని కందికట్కూర్ గ్రామంలో శనివారం గొల్ల, కురుమ గొర్రెల పెంపకదారులకు చెందిన గొర్లకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతలపెల్లి విజయమ్మ ,కుమారుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు పాల్గొని గొర్లకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే పెంపకదారుల జీవన భద్రత బలపడుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాలు పెంపక దారులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి పూర? చంద్రిక, ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్, వార్డు సభ్యులు రాగళ్ల శ్రీనివాస్, భూమల్ల ప్రశాంత్, చదవాల శ్రీధర్, దొమ్మటి శ్రీనివాస్,రాగళ్ల అనిల్,నృత అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చివేత



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా గుంతలు పడడంతో స్థానికులు గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య ద ృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి శనివారం దగ్గరుండి రోడ్డు మనమత్తులు చేయించడం జరిగింది,అభివ ృద్ధి పనులు భాగంగా అడగగానే తక్షణమే స్పందించినందుకు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామ ప్రజలు క ృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేని రమేష్, వార్డ్ సభ్యులు లింగంపెల్లి అనిల్, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్న కందుకూరు పోలీసులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విశ్వసనీయ సమాచారంపై చర్యలు తీసుకుని, కందుకూర్ ఎక్స్ రోడ్ సమీపంలోని హొండా షోరూమ్ పక్కన ఉన్న ఒక గదిపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి సుమారు 400 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు మొహమ్మద్ చ్ఛోటు %ూ/శీ% జాసిమ్ (20 సంవత్సరాలు), షేక్ రాజు %ూ/శీ% అక్తార్ (46 సంవత్సరాలు), మొహమ్మద్ ఆలం %ూ/శీ% జహంగీర్ (36 సంవత్సరాలు), మొహమ్మద్ రెహానా %ూ/శీ% తాజిమ్ (20 సంవత్సరాలు) గా వెల్లడయ్యాయి. వీరందరూ బిహార్ రాష్ట్రం, భగల్‌పూర్ జిల్లా, పిర్‌పింటి ప్రాంతానికి చెందినవారుగా గుర్తించారు, వీరు నుండి స్వాధీనం చేసిన గంజాయిని కేసు నమోదు చేసి పోలీస్ కస్టడీలో ఉంచి, ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని కందుకూర్ పోలీసులు కోరుతున్నారు.

## గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ నవీన్ పాలకవర్గం సభ్యులు!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోనిపెద్ద గొట్టుముక్కల గ్రామంలో 4వ వార్డు లో నీటి సమస్య ఉందని గ్రామస్తులు నూతన సర్పంచ్ నవీన్ ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు. వారి కోరిక మేరకు తక్షణమే నీటి సమస్యను తీర్చడానికి కొత్త బోరుబావిని తవ్వించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు మెంబర్లు అల్లాడి వీరేశం, లాలలో నవీన్,బేరి సాయికుమార్, కాళ్ళ హరీష్,చేత్రి మల్లమ్మ,మంత్రి వైష?వి, చేగురి లత చాకలి లక్ష్మీ, సీనియర్ నాయకులు మురళి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహేష్ గౌడ్, వాకిటి వీరారెడ్డి, బింగి కృష?, బొడ్డు మల్లేశం, గుండ రమేష్, రామారం లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు అంజి రెడ్డి, మంగలి ఆంజనేయులు, మల్లారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, సామల వెంకటేశం, జంగం నాగరాజు,కమిలి నగేష్,చాకలి రాము, గుండ రాజు, అజయ్, గుండ శివ గారు గుండ శ్రీనివాస్ గారు రాము గారు సామల గోపాల్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### గ్రామాల అభివృద్ధి కొరకు నూతన సర్పంచ్ లు కృషి చేయాలి



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మద్దెలచెరువు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా గెలిచిన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. అలాగే గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, కమిటీ భవనాల నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానన్నారు. అందరం కలిసి జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించినందుకు సర్పంచ్ కళావతిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డివిజన్ లో శివరాంపల్లి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ఘనంగా సన్మానించిన శివరాంపల్లి గ్రామ ప్రజలు



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి గ్రామం జిహెచ్ఎంసి డివిజన్ ల విభజనలో శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్ లో కలపడాన్ని వ్యతిరేకించిన గ్రామస్తులు ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్నారు.శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లో కలపాలంటూ 300 లకు పైగా ఫిర్యాదులు రావడంతో అధికారులు శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లోకి అధికారులు కలిపారు. శివరాంపల్లి ని రాజేంద్రనగర్ లో కలపడాన్ని స్వాగతించారు.శివరాంపల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ లో కలపడానికి సహకరించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో షాగా ప్రతాపరెడ్డి రాగిశెట్టి యాదిరెడ్డి పెండ్యాల చంద్రమోహన్, పడమటి శ్రీధర్ రెడ్డి మాదురి ప్రభాకర్ రెడ్డి, బండారి శంకర్, దాసరి రమేష్, జీవన్ దాస్, సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, సదాల నరేందర్ రెడ్డి, చెన్నా రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, మోహన్ రావు,రామకృష? తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపురయకొత్తగూడెం డాంబర్ రోడ్డు ప్రారంభించిన చామకూరి



**అక్షర విజేత ఖమ్మం:-** అల్లిపురం కొత్తగూడెం వెళ్లే 100 అడుగుల మెయిన్ రోడ్డు ను డాంబర్ గ్రావెల్ వేసి కొలతల ప్రకారం కాంట్రాక్టర్ మరియు ఆర్ అండ్ బి అధికారులు, 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూర వెంకట్ నారాయణ దగ్గర ఉండి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య , గోపాల్, సత్తి గోపాల్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252 ను వ్యతిరేకంగా డెస్క్ జర్నలిస్టుల నిరసన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తమకు పాతపద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డెస్క్ జర్నలిస్టులు ఆందోళనకుదిగారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగాతెచ్చిన జిఓ 252 జర్నలిస్టుల ను విభజించేవిధంగా ఉందని శనివారం నిజామాబాద్ జిల్లాకలెక్టరేట్ వద్ద డీజేఎఫ్ టీ (ఉమ్మడి నిజామాబాద్ జిల్లా) శాఖ ఆధ్వర్యంలో నిరసనతెలిపారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం డెస్క్జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తోందన్నారు. ఇందుకోసమే జీవో 252నుతీసుకువచ్చిందని ఆరోపించారు. అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరుతో జర్నలిస్టులను విడదీయాలనికుట్ర పన్నిందని మండిపడ్డారు. తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి మరీ రాత్రి సమయంలోపనిచేస్తున్న తమను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.విలేకరులు, డెస్క్ జర్నలిస్టులు కలిసి పనిచేస్తేనే జర్నలిజం అవుతుందన్నారు. కానీ సర్కారుమాత్రం వివక్ష చూపిస్తోందని.. ఇది సరైనది కాదని పేర్కొన్నారు. జీవో 252ను రద్దు చేసి, పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ కు వినతిపత్రంఅందజేశారు.డెస్క్జర్నలిస్టులకు వివిధ యూనియన్ ల మద్దతు...డెస్క్జర్నలిస్టుల ఆందోళనకు వివిధ జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలిపాయి. టీయూడబ్ల్యూజే (143) తదితర సంఘాలనాయకులు డెస్క్ జర్నలిస్టులకు మద్దతుగా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. జర్నలిస్టులనువిభజించే కుట్రను మానుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కొట్లాడి తెచ్చుకున్నతెలంగాణ జర్నలిస్టులకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డెస్క్జర్నలిస్టులు చేపట్టిన నిరసనకు టీడబ్ల్యూజేఎఫ్ సంపూర? మద్దతు తెలిపింది.ప్రభుత్వం జీవో 252 విడుదల చేసిన నాటి నుంచి ఫెడరేషన్వ్యతిరేకిస్తూ వస్తోందని యూనియన్ నాయకుడు రాంచందర్ తెలిపారు. ఈ విషయమై ఇప్పటికేఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు ఐ అండ్ పీఆర్ ఉన్నతాధికారులను కలిసి విన్నవించామని పేర్కొన్నారు. కార్యక్రమంలోవివిధ సంఘాల నాయకులు జమాల్పూర్ గణేశ్, భద్రారెడ్డి, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష?, సుభాష్, పంచరెడ్డిశ్రీకాంత్, భూపతి, సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ఆత్మీయ సన్మానం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**అక్షర విజేత,దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందురు రఘువీర్ రెడ్డి తో కలిసి పాల్గొని,నూతన సర్పంచులను,శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల నూతన పాలకవర్గాలకు సూచించారు. నిత్యం గ్రామాల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు ప్రజలు ఇచ్చిన గుర్తింపును నిలబెట్టుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి చేయడంతో పాటు పల్లెల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు ప్రజా ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రజల సంతోషమే లక్ష్యంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, త్వరలో మిగిలిన హామీల్ని కూడా అమలు చేస్తామన్నారు దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్నినిలబెట్టుకుందని తెలిపారు 180చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలుపొందగా, 50స్థానాల్లో బీజేపీ, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, నూతన సర్పంచులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ డివిజన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

### 1 కోటి 25 లక్షలతో ఉప్పల్ న్యూ భారత నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం..





**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ డివిజన్లోని పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి 1 కోటి 25 లక్షల రూపాయలతో న్యూ భారత్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని స్థానిక కార్పొరేటర్ ఉచిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఉప్పల్ డివిజన్ లో పనులు వేగంగా సాగుతున్నాయని స్థానిక కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో కోటి 25లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి ప్రవేక్షించారు.తొందరలోనే న్యూ భారత నగర్ కాలనీ లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు పూస మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ మెట్టు కనక రెడ్డి, బండి మల్లారెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కప్పరి యెల్లేష్ కుమార్, గుడి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి, సుగామంచి చౌడమ్మా, గుండ్లపల్లి మాలతి, తుంగ వెంకటమ్మ మరియు అన్నపురెడ్డి వెంకటరెడ్డి పంగ నరసింహారెడ్డి, దోమకొండ నర్సింలు, పూల లీగం, సల్ల ప్రభాకర్ రెడ్డి, రవి యాదవ్ మీశ్రీ లాల్ గొండే, కే వెంకట సుబ్బారావు న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



### ఐడీఓసీలో ఉద్యోగుల విశేష స్పందన.





**అక్షర విజేత ఖమ్మం:-** టీఎన్జీవోస్, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉత్సాహంగా, అధిక సంఖ్యలో పాల్గొని టీఎన్జీఓఎస్ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్.టి సంక్షేమ శాఖ, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (డీడబ్ల్యూఓ), ఎస్.సీ సంక్షేమ శాఖ, ఎస్.సీ కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు అలాగే ఐడీఓసీ ఖమ్మంలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని టీఎన్జీవోస్ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వం తీసుకొని యూనియన్ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి వెంకన్న , వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. అస్లాం ఖాన్, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు , టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకరాచారి , నగర శాఖ ఈసీ మెంబర్ కే. పవన్ కుమార్ , ఎం. చంద్రశేఖర్ , పరిపాలన అధికారి, బీసీ సంక్షేమ శాఖ, ఖమ్మం,నారాయణ రెడ్డి , పరిపాలన అధికారి, ఎస్.టి సంక్షేమ శాఖ, ఖమ్మం, వెక్కిరాల శ్రీనివాసరావు , పరిపాలన అధికారి, సముద్రాల శ్రీనివాసరావు , పరిపాలన అధికారి, ఎస్.సీ సంక్షేమ శాఖ, ఖమ్మం, అలాగే రాంబాబు , శ్రీనివాస్ , నాగార్జున , రవికిరణ్ , రాకేష్ , శారద , ఫాతిమా , రంగు రమాదేవి తదితర ఉద్యోగులు పాల్గొని ఈ సభ్యత్వ కార్యక్రమమును విజయవంత చేసినారు.

# జక్రాన్ పల్లి ఎయిర్ పోర్టు ఏర్పాటుకు జిల్లా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

### తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ బిన్ అబూద్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాదని అంతర్జాతీయ స్థాయికి మన జిల్లాను తీసుకెళ్లే జక్రాన్ పల్లి ఎయిర్ పోర్టు ను మంజూరుకు జిల్లా ప్రజాప్రతినిధులందరూ కృషి చేయాలని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ బిన్ అబూద్ అన్నారు. జక్రాన్ పల్లి వద్ద ఇప్పటికే ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండటం అతిపెద్ద ప్లస్ పాయింట్ అని నిధుల లభ్యత, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అగ్రిమెంట్లోని 150 కి.మీ నిబంధన (కొద్ది విమానాశ్రయాలపై పరిమితులు) కొంత అడ్డంకిగా మారవచ్చని అయితే, ప్రత్యేక అనుమతుల ద్వారా దీనిని అధిగమించవచ్చున్నారు. సుమారు లక్ష మందికి పైగా మన జిల్లా సోదరులు గల్ఫ్ దేశాల్లో చెమటోడ్చుతున్నారని, వారు ఇంటికి రావాలన్నా, తిరిగి వెళ్లాలన్నా హైదరాబాద్ మీద ఆధారపడాల్సి వస్తోందని మన జక్రాన్ పల్లిలో విమానం దిగితే ఆ శ్రమజీవుల కళ్లలో ఆనందంగా ఏర్పడుతుందన్నారు. మన జిల్లా నాయకులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అరవింద్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డిలు ఎయిరోపోర్టు విషయంలో ఏకతాటిపైకి రావాలని, కేంద్రం నుండి నిధులు తేవడంలో ఎంపి, రాష్ట్రం నుండి భూసేకరణ పూర్తి చేయడంలో అధికార పార్టీ నేతలు పోటీ పడాలన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర విమానయాన శాఖ నుండి క్లియరెన్స్ ఇప్పించి, ఉడాన్ పథకంలో ఈ ఎయిరోపోర్టును చేర్పించడం మీ ప్రాథమిక బాధ్యత అన్నారు.మాజీ మంత్రులుగా ప్రశాంత్ రెడ్డి, పోదారం శ్రీనివాస్ రెడ్డిలు ప్రాజెక్టు స్థితిగతులపై మీకు పూర్తి అవగాహన ఉందని, ఆ అనుభవాన్ని జిల్లా అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. పసుపు రైతుల కష్టం గాల్లోకి ఎగరాలంటే, గల్ఫ్ బాధితుల కష్టాలు తీరాలంటే నిజామాబాద్ నగరం పారిశ్రామిక హబ్ గా మారాలి అంటే మనకు ఎయిర్ పోర్టు అత్యంత అవసరమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఫైళ్లు కదలడం లేదని ఇకనైనా 'ప్రకటనల' స్థాయి నుంచి 'నిర్మాణ' స్థాయికి ఈ ప్రాజెక్టు వెళ్లాలని డిమాండ్ టీఎన్ఎస్ ఎఫ్ నాయకులు యూసుఫ్ బిన్ అబుది డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాకు కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ, ఏకలవ్య గురుకుల పాఠశాలలు, ఈవెనింగ్ లా కాలేజీ తీసుకురావాలని ఇక్కడి ప్రజా ప్రతినిదులను ప్రత్యేకంగా కోరారు.




# ప్రగతి విద్యార్థుల విజయభేరి

### ఈ- డాక్ - ఇగ్నైట్ గ్రాండ్ ఫైనల్ లో రాయికల్ ప్రగతి విద్యార్థుల జయకేతనం

**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు సాంకేతికత ప్రసార,సృజనాత్మకత, ప్రేరణ కలిగించే విద్యాసంస్థ (ఈ డాక్ ఇగ్నైంట్) ఆధ్వర్యంలో హైదరాబాదులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 75 పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన విద్యార్థుల ప్రతిభ,సాంకేతికత ప్రేరణ,సృజనాత్మకత గొప్ప ప్రదర్శన ముగింపు (గ్రాండ్ ఫైనల్)లో రాయికల్ ప్రగతి విద్యార్థులు పాల్గొని ప్రతిభ ప్రదర్శనను ఇచ్చి ఉత్కంఠ భరితమైన ఫలితాలతో విజయకేతనం ఎగురవేశారని ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాల శేఖర్ తెలిపారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను సాంకేతిక ప్రసార సృజనాత్మకత ప్రేరణ కలిగించే సంస్థ (ఈ డాక్ ఇగ్నైట్) ఈ సంస్థ వేదికల ద్వారా విద్యార్థులు చిన్న వయసులోనే ఆత్మవిశ్వాసంతో విద్య, విజ్ఞానం సృజనాత్మక కు నిదర్శనంగా నిలుస్తాయని విద్యార్థులు తమ ఉత్తమ ప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు సాధిస్తూ, విద్యార్థుల యొక్క సృజనాత్మకత మరింత పెంపొందుతుందని ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలశేఖర్ అన్నారు. ఈ డాక్ ఇగ్నైట్ సంస్థ నిర్వహించిన గ్రాండ్ ఫైనల్లో అదుతేమైన ప్రతిభను ప్రదర్శించి విద్యా, సృజనాత్మకత విభాగాల్లో ప్రగతి విద్యార్థులు తమ ప్రతిభ ప్రదర్శన నైపుణ్యాలను చాటి విజేతలుగా నిలిచిన విద్యార్థులు అన్నమనేని శాన్విత, పాలడుగు వీక్ష, పెద్దోళ్ల బోధన, బాణావతి విహశ్రీ,గోసికొండ విశ్వజ్ఞ లు రాష్ట్రస్థాయి వేదికపై విజయ దుందుభి మోగించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ బాల శేఖర్ అభినందించారు. విద్యార్థుల్లో ప్రతిభ సాంకేతిక సృజనాత్మకత ప్రేరణలను వెలికి తీయడమే లక్ష్యంగా ఈడా ఇగ్నైట్ ఒక చక్కటి వేదికను రూపొందించిందని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శైలజ నిర్వాహకులు కృపాకర్, అభిషాన్, అనామిక లు తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు ప్రశంసలు కురిపించారు. రాయికల్ ప్రగతి విద్యాలయం పాఠశాల విద్యార్థుల విజయంతో రాయికల్ పట్టణమునకు గర్వకారణమైందని తెలుపుతూ, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యానికి అభినందనలు తెలిపారు.



అక్షర విజేత



# దాట్ల ఉన్నత పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయిఆవార్డ్



**అక్షర విజేత ఖమ్మం:-** హైదరాబాద్ లోని పైడి జయరాజ్ ప్రి-వ్యూ దియేటర్ రవీంద్ర భారతి లో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా నమోజు బాలాచారి అధ్యక్షతన బాలసాహిత్య సదస్సు బహుమతులప్రధానోత్సవం జరిగింది. నవంబర్ నెలలో బాలల దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన కథలు, కవితలు, పద్యాలు, నాటికలు తదితర బాలసాహిత్య పోటీలలో కవితా ప్రక్రియలో మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని భాషబోయిన ఈక్షిత "దారి దీపం" కవితకు రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి, పద్య పోటీలలో ప్రోత్సాహ బహుమతి, రావడం జరిగింది. ఈ సందర్భంగా ఈక్షిత ను ఈ సదస్సు ముఖ్య అతిథి,పి. రవీందర్ అడిషనల్ కమిషనర్ పంచాయితీ రాజ్ మరియు రూరల్ ఎంప్లాయిమెంట్, విశిష్ట అతిథి డాక్టర్ మణికొండ వేదకుమార్ సంపాదకులు బాలచెలిమి,వార్ల చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య సమక్షంలో ప్రశంస పత్రం, జ్ఞాపిక, నగదు బహుమతి అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొలక పత్రిక సంపాదకులు వేదాంత సూరి, సంగనభట్ల చిన రామకృష్ణ? సాహితీవేత్త, పి. రామానూజచారి సాహితీవేత్త,డాక్టర్ సమ్మెట విజయ సాహితివేత్త, పైడిమర్రి గిరిజ సాహితివేత్త, డాక్టర్ సగిలి సుధారాణి సాహితీవేత్త,గరిపెల్లి అశోక్ సాహితివేత్త, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ సాహితీవేత్తలు పాల్గొన్నారు..ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు సహపాఠ్యంశాలలో ప్రతిభ కనపరుస్తూ, వివిధ సాహిత్య ప్రక్రియలలో తరాదు పొందుతూ, కవితలు, కథలు, పద్యాలు తదితర ప్రక్రియల్లో సృజన చేస్తున్నారని, ఈ విషయంలో మా ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని, భవిష్యత్తులో తెలుగు భాష పరి రక్షణ లో మేము సహితం ముందుంటామని వివరించారు.ఈ సందర్భంగా ఈక్షిత ను పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి,రిచిత తదితరులు అభినందనలు తెలియచేసారు.

# సర్పంచుల ఆత్మగౌరవం కాంగ్రెస్ తోనే సాధ్యం కేఎల్ఆర్







గత బిఆర్ఎస్ హయాంలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి శూన్యం

చిన్న పల్లెకు రూ.5లక్షలు, పెద్ద పంచాయతీలకు రూ.10లక్షలు సీఎం రేవంత్ రెడ్డి కానుక

**అక్షర విజేత మహేశ్వరం :** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తుక్కుగూడ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మహేశ్వరం, కందుకూరు మండలాల సర్పంచులు కేఎల్ఆర్ ,ను కలిశారు. ఈ సందరరేగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు పలు సూచనలు చేశారు, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని లక్ష్మారెడ్డి, సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి. ప్రతీ పంచాయతీకి రూ. 5 లక్షలు నుంచి రూ. 10 లక్షలు నిధులను ఎస్ డి ఎఫ్ నుంచి కేటాయించడం హర్షనీయమని అన్నారు. గత బీఆర్ఎస్, కేసీఆర్ హయాంలో సర్పంచులు నిధులు లేక... చేసిన బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, గుర్తు చేశారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ ను, సీఎం రేవంత్ రెడ్డి,ప్రజాపాలనను ఆశీర్వాదించారని కె ఎల్ ఆర్ , అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. మహేశ్వరం, కందుకూరు మండలాలకు అదనపు నిధులు తెచ్చేందుకు ఆర్థికమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడుతానని లక్ష్మారెడ్డి,హామీ ఇచ్చారు.

# ఉల్లాసంగా ప్రారంభమైన మేరా యువభారత్ క్రీడా పోటీలు








**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోకేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహా రాల శాఖ,మేరా యువ భారత్ వరంగల్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 27-12-2025 నుండి 28-12-2025 వరకు పి ఎం సి ఆదర్శ మోడల్ పాఠశాలలో ఘనంగా క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో కబడ్డీ బాయ్స్, టగ్ ఫర్ గర్ల్స్ అథ్లెటిక్స్ (రన్నింగ్) 100 మీటర్స్ గర్ల్స్ , బాయ్స్, బ్యాడ్మింటన్ బాయ్స్ గర్ల్స్ భూపాలపల్లి జిల్లా గణపురం పి ఎం శ్రీ మోడల్ పాఠశాల ఆవరణంలో గణపురం, మొగుళ్ళపల్లి, మలహర్రావు మూడు మండలాల కు సంబంధించిన క్రీడాకారులు ,యువజన సంఘాలు, విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా పోటీల లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు క్రీడాకారులకు శారీరక దృఢత్వాన్ని , మేధాశక్తిని ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఈ క్రీడలు ఉపయోగపడతాయని తెలియజేస్తూఈ యొక్క క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకుతెలంగాణ మోడల్ జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ రజిత బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మినిట్ నుమూడు మండలాలకు చెందిన పి.టిల ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు.

# నాడు గ్రామపంచాయతీ కార్మికురాలు నేడు అదే గ్రామపంచాయతీ సర్పంచ్

కల్వకోల్ గ్రామని అన్ని విధాలుగా అభివృద్ధికి సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం కల్వకల్ గ్రామం లో నాడు గ్రామ పంచాయితీ కార్మికురాలు నేడు అదే గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా బక్కని లక్ష్మమ్మ,కొలువు తీరారు.కల్వకోల్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ,కల్వకోల్ గ్రామని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు లక్ష్మమ్మ మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సఫాయి కార్మికురాలుగా ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తుందని నేడు ఇదే గ్రామపంచాయతీకి రిజర్వేషన్ ఎస్సీ రావడంతో సర్పంచ్ గా పోటీ చేసి ఇదే గ్రామ పంచాయతీకి సర్పంచ్ కి ఎన్నిక కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. కానీ సర్పంచ్ గా గెలవడం ఆమెకు వారు తనయుడు బక్కని రవి,కి ఎక్కడలేని సంతోషం కలిగింది. తాను చేసిన కష్టానికి ఫలితంగా దేవుడు మా అమ్మని సర్పంచ్ గా చేశారని గెలిచిన అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని సర్పంచ్ అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ లక్ష్మమ్మ, అన్నారు. సర్పంచ్ లక్ష్మమ్మ తనయుడు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, కరెంటు, వాటర్, డ్రైనేజ్ ఇలా ఒక్కొక్క సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యల్లో ఉందని ఆ పాఠశాలను ఉత్తమ పాఠశాలల తీర్చిదిద్దడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని బక్కని రవి, కోరారు. మా అమ్మ సర్పంచ్ గా గెలిపించడం గ్రామ ప్రజలకు మహిళలకు యువకులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు అదే విధంగా అభివృద్ధి చేయడానికి కూడా సహకరించాలని గ్రామ అభివృద్ధికి అందరం సహకారం చేసుకుంటూ అభివృద్ధి చేసుకుందామని గ్రామ ప్రజలను కోరారు.

# నూతన సర్పంచ్ కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మానం

డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ









**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన బషీరాబాద్ మండల కేంద్ర డ్వాక్రా సంఘాల ఇన్చార్జి సీసీ కృష్ణ? ఆధ్వర్యంలో జీవన్గి నూతన సర్పంచ్ కార్యవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నూతన సర్పంచ్ పుర్మా బసప్ప చేతుల మీదగా డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రకాష్ విఓ తలారి నర్సింలు మరియు గ్రామ పెద్దలు డ్వాక్రా సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు

# సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన

పోరండ్ల గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కిష్టయ్య

పోరండ్ల గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేస్తా సర్పంచ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని పోరండ్ల గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కిష్టయ్య అన్నారు. పోరండ్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ సర్పంచ్ జయమ్మ కిష్టయ్య అన్నారు. పోరండ్ల గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు నా పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తారని సర్పంచ్ అన్నారు. గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని పోరండ్ల గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ సర్పంచ్ జయమ్మ కిష్టయ్య అన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



**అక్షర విజేత బిచ్కుంద :** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో భాగంగా, ఈరోజు కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన కేక్ను కట్ చేసి, వేడుకలకు హాజరైన క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఏసు ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు రవి పటేల్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొంగల శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్నాథ్ పటేల్, సర్పంచ్ గోపాల్ రెడ్డి, తాహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో గోపాలకృష్ణ?, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం







**అక్షర విజేత ఎర్రుపాలెం :** దానధర్మాలు, పరోపకారాలు ప్రతి మానవుడు అలవర్చుకొని సాటివారిని ఆదుకోవడంలోనే పరమాత్ముడు దాగి ఉన్నాడనే సత్యాన్ని అందరూ గ్రహించాలన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం పరిసర ప్రాంతంలోని శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవా సమితి వారు దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. శనివారం దాతలు లేనందున సేవా సమితివారే మహా అన్నదానం గావించారు. దాతలు ఎవరైనా అన్నదానం చేయదలచిన వారు సేవాసమితికి తమ పేర్లను తెలియపరచినట్లయితే వారి పేరు మీద ఈ గొప్ప అన్నదాన కార్యక్రమానికి మీ వంతు తోడ్పాటు అందించిన వారు అవుతారని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బ కృష్ణ? ప్రసాద్, ఉపాధ్యక్షులు గిరిజ లక్ష్మి, మరొక ఉపాధ్యక్షులు ఇమ్మిడి ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్ వి నారాయణరెడ్డి,సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ?, కాకుమాను లీలా కృష్ణ?, మాజీ ఈవో కృష్ణ?మూర్తి, సేవాసమితి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ దుకాణముల కిరాయి లీజు బహిరంగ వేలం



**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని శ్రీ నాగారపు ఆంజనేయస్వామి దుకాణముల సముదాయ షాపులను కిరాయి లీజు 3 సంవత్సరాలకు ఫిబ్రవరి 1 2026 నుండి జనవరి 31 2029 వరకు బహిరంగంగా షాపు కిరాయిలీజు వేలం జనవరి 10 2026 శనివారం రోజున ఉదయం 11 గంటలకు ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తామని దేవాలయ ఈ.వో. ముద్రం విక్రమ్ గౌడ్, చైర్మన్ గంగాధర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# దుబ్బచర్ల గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా

దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** దుబ్బచర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు. ఈ సందరరేగా సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి మాట్లాడుతూ దుబ్బచర్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామంలో ఉన్న సమస్యలు ఒకొకటిగా పరిష్కారం చేస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, వాటర్,స్ట్రీట్,లైట్లు, అండర్ డ్రైనేజ్ అనేక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. దుబ్బచర్ల గ్రామ ప్రజలు నాపై నమ్మకం విశ్వాసం తో ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తానని దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు.

## బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ పేదలకు అభయ హస్తం



**అక్షర విజేత, తాండూరు** : తాండూర్ పట్టణం 8వ వార్డు ఇందిరమ్మ కాలనీ చెందిన గురువయ్య స్వామి భార్య గద్వాల సుశీలమ్మ అకాల మరణం చెందారు. విషయాన్ని తాండూర్ వీరశైవ సమాజం సెక్రటరీ లింగదల్లి రవికుమార్ బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తెలపడంతో వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి అంత్యక్రియలకు తన బీవీజీ ఫౌండేషన్ తరపున తాండూర్ వీరశైవ సమాజం సభ్యులు గులి పరమేశ్వర్,అల్లం సంపత్ కుమార్ ద్వార ఆర్థిక సాయం అందించారు తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ఽ% తాండూర్ బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో తాండూర్ బావిగి భద్రేశ్వర స్వామి దేవాలయం సేవకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డాలర్లకు భారీ డిమాండ్ ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ విలువ

### 84.88 వద్దకు పతనం

### మరో 5 పైసలు క్షీణించిన విలువ



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతూనే ఉన్నది. గురువారం మరో 5 పైసలు దిగజారి ఫారెక్స్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 84.88 వద్దకు క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు.. రూపీని ఒత్తిడికి గురిచేశాయి. ఈ క్రమంలోనే విదేశీ బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా డిమాండ్ కనిపించింది. నిజానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్ట్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం అంటున్నారు.

**మూడు రోజుల్లో 27 పైసలు..**

గడిచిన 4 రోజుల్లో 3 రోజులూ రూపీ నష్టాలకే పరిమితమైంది. మిగతా ఆ ఒక్కరోజు ఎక్కడిదక్కడే ఉన్నది. ఇక ఈ మూడు రోజుల ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోవడం గమనార్హం. సోమవారం ఒక్కరోజే 20 పైసలు క్షీణించగా, బుధ, గురువారాల్లో మరో 7 పైసలు పతనమైంది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. మరోవైపు కరిగిపోతున్న దేశంలోని ఫారెక్స్ రిజర్వులు సైతం పరిస్థితుల్ని మరింతగా దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 28న 704.885 బిలియన్ డాలర్లతో ఆల్‌టైమ్ హైలో ఉన్న ఫారెక్స్ రిజర్వులు.. గత నెల 22న 656.582 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. దాదాపు రెండు నెలల్లో 48.30 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి.

**ఇట్లయితే ఎదురు దెబ్బే...**

జీడీపీ వృద్ధిరేటు పతనం.. రూపాయి మారకం విలువ క్షీణత.. పెట్టుబడుల ఉపసంహరణలు.. దేశంలో ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. రూపాయి నష్టాలు.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా, ద్రవ్యోల్బణాన్ని కూడా ఎగదోస్తున్నది. ఇప్పటికే ఆర్బీఐ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే ఆయా రంగాల్లో వృద్ధి క్షీణించినట్లే.

## పడకేసిన పారిశ్రామికోత్పత్తి

## అక్టోబర్‌లో 3.5 శాతానికే పరిమితమైన వృద్ధి




దేశీయ పారిశ్రామిక రంగం మళ్లీ పడకేసింది. గనులు, విద్యుత్, తయారీ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో అక్టోబర్ నెలలో పారిశ్రామిక వృద్ధి 3.5 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 11.9 శాతంతో పోలిస్తే భారీగా తగ్గినట్లు కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. దేశవ్యాప్తంగా గనుల్లో ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో మొత్తం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపింది. క్రితం ఏడాది ఇదే నెలలో 13.1 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న గనుల రంగం అక్టోబర్ నెలకుగాను 0.9 శాతానికి పరిమితమైంది. అలాగే తయారీ రంగం కూడా 10.6 శాతం నుంచి 4.1 శాతానికి పరిమితమైంది. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తి కూడా 20.4 శాతం నుంచి 2 శాతానికి పడిపోయింది. 2023 అక్టోబర్ నెలలో 21.7 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న క్యాపిటల్ గూడ్స్ రంగం ఈసారికిగాను 3.1 శాతానికి పరిమితమైంది. కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ రంగ వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇది 9.3 శాతంగా నమోదైంది. కానీ, వినియోగదారుల మన్నికైన వస్తువుల ఉత్పత్తి విభాగం 5.9 శాతం వృద్ధిని కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధి 4 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇది 7 శాతంగా ఉన్నది.

**శాంతించిన ధరల సూచీ...**

గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల సూచీ ఎట్టకేలకు శాంతించింది. నవంబర్ నెలలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. అక్టోబర్ నెలలో నమోదైన 6.21 శాతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టింది. ఆహార పదార్థాలు తగ్గుముఖం పట్టడం, ముఖ్యంగా కూరగాయలు చౌక కావడం వల్లనే రిటైల్ ధరల సూచీ తగ్గుముఖం పట్టిందని కేంద్రం తాజాగా వెల్లడించింది. ఆహార పదార్థాల ధరల సూచీ 9.04 శాతానికి తగ్గింది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 8.70 శాతంతో పోలిస్తే పెరగగా, అక్టోబర్‌లో నమోదైన 10.87 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది.

## రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్

## ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్



అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు-పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్ఎస్ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నాడు రాజకీయ తరగతులు... నేడు విద్యా బుద్ధులు...













### గండిపేట గుర్తులు... అలనాటి స్మృతులు

### విలువలతో కూడిన విద్యను అభ్యసించండి

### కార్యకర్తల పిల్లలకు చదువు చెప్పేందుకు విద్యా సంస్థలు స్థాపించాం

### దేశం మెచ్చే విద్యా సంస్థగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు వెలుగొందాలి

### ఎన్టీఆర్ పట్టుదలే నారా భువనేశ్వరికి వచ్చింది

### ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గండిపేటకు వస్తే పాత విషయాలు గుర్తుకు వస్తాయి. గండిపేట తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంగా ఉండేది. ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రంగా గండిపేట ఉండేది.. ఇప్పుడు విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. గండిపేటలో భావితరాల కోసం నాయకత్వాన్ని తయారు చేశాం. ఇప్పుడు విద్యార్థులు చదువుకుంటున్న తరగతుల్లోనే నాడు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహించాం. ఫ్యాక్షన్ గొడవలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబాల్లోని పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండేలా ఎన్టీఆర్ విద్యా సంస్థలు ప్రారంభించాం. చిన్న మొక్కగా ప్రారంభించిన విద్యా సంస్థలను పెద్ద వృక్షంగా మార్చారు. ఎన్టీఆర్ ట్రస్టు, విద్యా సంస్థలను నారా భువనేశ్వరి సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో చదువుకున్న వారు గ్రూప్-1 పరీక్షల్లో నలుగురు పాస్ అయ్యారు, ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన వారికి దేశంలోని వివిధ ప్రముఖ విద్యా సంస్థల్లో 29 మందికి సీట్లు వచ్చాయి. 131 మంది విద్యార్థులతో విద్యా సంస్థను ప్రారంభించాం... ఇప్పుడు 1641 మంది చదువుతున్నారు. సంస్థ ఈ స్థాయికి ఎదగడానికి నారా భువనేశ్వరినే కారణం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**చదువు ముఖ్యం... విలువలు మరింత ముఖ్యం**

SSC 11 బ్యాచులు, CBSE 8 బ్యాచులు, ఇంటర్ 9 బ్యాచులు, డిగ్రీ 7 బ్యాచులు ఎన్టీఆర్ విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చాయి. నల్సార్, ఎన్.ఎల్.యూ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించారు. సమాజంలో సమానత్వం కోసం పరితపించే వ్యక్తి ఎన్టీఆర్. ట్రస్ట్ పెట్టి పిల్లలకు చదువు చెప్పించే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే. మన సంస్కృతి-సంప్రదాయాలను మరిచిపోవద్దు. ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి... విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి... టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఎడిషనల్ కోర్సులు చేయండి. నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చు... అప్పుడు సంపద తనంతట వస్తుంది. ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి... ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 10 లక్షల మందికి రక్తదానం చేశారు. 273 మంది తలసేమియా బాధిత చిన్నారులకు ఉచితంగా రక్త మార్పిడి చేశారు. సంజీవని క్లినిక్ ల ద్వారా 22 లక్షల మందికి ఆరోగ్య సేవలు అందించారు. ప్రకృతి విపత్తుల్లో బాధితులను ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నారు. ట్రస్ట్ ద్వారా రక్షిత తాగునీటిని అందిస్తున్నారు."అని సీఎం అన్నారు.

**నేను టెక్నాలజీ గురించి చెబుతోంటే... భువనేశ్వరి టెక్నాలజీని వాడుతున్నారు**

"నన్ను చాలా మంది ఐఏఎస్ చేయమన్నారు. కానీ రాజకీయాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. యూనివర్సిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. రెండేళ్లల్లో మంత్రిని అయ్యాను. ఆ తర్వాత సీఎం.. ఇప్పుడు నాలుగో సారి సీఎంగా విధులు నిర్వహిస్తున్నాను. నేను రాజకీయాల్లో బిజీగా అయ్యాక... హెరిటేజ్ బాధ్యతలు చూడమని నారా భువనేశ్వరిని కోరాను. అయిష్టంగా హెరిటేజ్ బాధ్యతలు తీసుకున్న నారా భువనేశ్వరి ఆ సంస్థను అద్భుతంగా అభివృద్ధి చేశారు. పట్టుదలతో హెరిటేజ్ సంస్థను నడిపించారు. నేను ఇంకా పేపర్ చూసి స్పీచ్ ఇస్తున్నాను... భువనేశ్వరి ట్యాబ్ చూసి స్పీచ్ ఇస్తున్నారు. నేను టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను... భువనేశ్వరి టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఎన్టీఆర్ మాదిరిగా భువనేశ్వరికి పట్టుదల ఉంది... మొండితనమూ ఉంది. భువనేశ్వరి ఏదైనా చేయాలని సంకల్పం తీసుకుంటే పట్టుదలతో చేస్తారు. భార్యగా, తల్లిగా, గృహిణిగా, ట్రస్టీగా, హెరిటేజ్ ఎండీగా భువనేశ్వరి చాలా విజయాలు సాధించారు. నేను సీఎంగా, పార్టీ అధ్యక్షునిగా పని చేస్తున్నాను... కానీ భువనేశ్వరి చాలా పాత్రలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భువనేశ్వరి చేస్తున్న కృషికి లండన్ లో ఇన్సిటిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ సంస్థ రెండు అవార్డులు ఇచ్చింది. వ్యక్తిగత అవార్డుతోపాటు... హెరిటేజ్ సంస్థను అద్భుతంగా నడిపిస్తున్నందుకు గోల్డెన్ పీకాక్ అవార్డు ఇచ్చారు."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో సేవలందిస్తున్నాం : భువనేశ్వరి**

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ..."విద్యార్థుల ఆశలకు అనుగుణంగా వారి భవిష్యత్తును రూపుదిద్దుతున్నాం. మానవ సేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారు.. దానికి అనుగుణంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి హెల్త్ కేర్ సర్వీసులు, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్కులు పని చేస్తున్నాయి. పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం. సివిల్ సర్వీసెస్ అకాడెమీ ద్వారా యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు... ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో ఉన్నప్పుడు వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నాం. స్త్రీశక్తి ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఎన్టీఆర్ సుజల ద్వారా రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నాం. పేదల జీవితాల్ని బాగుపరిచేలా, విద్యార్థులకు అండగా నిలిచేలా, కుటుంబాలను ఆదుకునేలా ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది... ఇదే ఎన్టీఆర్ కు మేం ఇచ్చే నివాళి. ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా చదువుకున్న వారు వివిధ ప్రాధాన్యత రంగాల్లో రాణిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లు ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఉన్నారు. బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుంది... దానికి ఇక్కడి నుంచే సంసిద్ధమవ్వండి. కోట్లాది మంది హృదయాలను ఎన్టీఆర్ గెలుచుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన చూపిన దారిలో ఎన్టీఆర్ విద్యా సంస్థలను, ఎన్టీఆర్ ట్రస్టును నడుపుతున్నాం."అని భువనేశ్వరి అన్నారు.

**స్ఫూర్తినిచ్చారు... కెరీర్ తీర్చిదిద్దారు...**

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో ఆ సంస్థలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పలువురు ప్రసంగించారు. తనకు విద్యాబుద్దులు నేర్పించి... చక్కటి భవిష్యత్తు కల్పించిన సీఎం చంద్రబాబు దంపతులకు పూర్వ విద్యార్థి హరికృష? కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను సినాప్సిస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్టు హరికృష? వెల్లడించారు. అలాగే ఎన్టీఆర్ విద్యా సంస్థలే తన కెరీర్ ను తీర్చిదిద్దాయని మరో పూర్వ విద్యార్థిని ఉమ శ్రీ చెప్పారు. ఎయిర్ హొస్టెస్ అయిన తాను ఎంటర్ ప్రెన్యూయర్ గా కొనసాగుతున్నట్టు ఉమ శ్రీ వెల్లడించారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల ఎన్యూవల్ రిపోర్టులను స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామారావు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేవలం రూ.50 పెట్టుబడితో చేతికి రూ.35 లక్షలు అద్భుతమైన ప్లాన్!

ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం.. ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

**1 / 5**

ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు. ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు.

**2 / 5**

గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు.

**3 / 5**

గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

**4 / 5**

మీరు ప్రీమియంను నెలవారీ, త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది. మీరు ప్రీమియంను నెలవారీ,









త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష



యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది.

# ఆడవాళ్లలోనే ఆ ముప్పు



పురుషులతో పోలిస్తే మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువని అనేక అధ్యయనాలు తేల్చాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌తోపాటు యురోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ సంస్థ కూడా.. ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. మహిళల్లో ఈ హృద్రోగ కేసులు పెరుగుతున్నాయి. వయసు పైబడటం, హార్మోన్ల ప్రభావం అతివల గుండెను బలహీనపరుస్తున్నాయి. అధిక రక్తపోటు, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక రుగ్మతలు.. మహిళల్లో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నదట. రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం వల్ల రక్త నాళాలు దెబ్బతింటాయి. ఫలితంగా రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడి స్ట్రోక్ వచ్చే అవకాశం పెరుగుతుంది. 55 ఏళ్లు దాటినవాళ్లలో గుండెజబ్బుల ముప్పు ఎక్కువగా ఉంటున్నదట. మెనోపాజ్ సమయంలో వచ్చే హార్మోన్ మార్పుల వల్ల.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ లెవెల్స్ తగ్గడం కూడా.. రక్తనాళాల్లో వాపు, అధిక రక్తపోటుకు కారణం అవుతుంది. ఇక.. పురుషులతో పోలిస్తే మహిళల రక్త ధమనులు ఇరుకుగా ఉంటాయట. ఫలితంగా వారిలో బీపీ పెరిగి.. గుండెపోటుకు దారి తీస్తుంది. వీటితోపాటు ఊబకాయం, మానసిక ఒత్తిడి, నిరాశ వంటివి కూడా ఆడవాళ్లలో హార్ట్ ఎటాక్స్ రావడానికి కారణం అవుతున్నాయి. అలాగే బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్, గర్భధారణ సమస్యలు లాంటి పరిస్థితులు కూడా.. గుండె జబ్బుల ప్రమాదానికి దోహదం చేస్తున్నాయి.

**లక్షణాలు వేరుగా..**

పురుషులతో పోలిస్తే.. మహిళల్లో గుండెపోటు లక్షణాలు వేరుగా ఉంటున్నాయని హృద్రోగ నిపుణులు అంటున్నారు. సాధారణంగా ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, వికారం, తల తిరగడం, చలి చెమటలు పట్టడం.. కామన్‌గా కనిపించే లక్షణాలు. వీటితోపాటు ఆడవాళ్లలో మెడ, దవడ, గొంతు, కడుపుతోపాటు వీపుసహా వివిధ భాగాల్లో నొప్పిలాంటి లక్షణాలు ఉంటున్నాయట. వాంతులు, వికారం వంటివీ కనిపిస్తున్నాయట. అందుకే, ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# అధిక బరువును తగ్గించే సూపర్ ఫుడ్స్ ఇవి తప్పక తినండి




అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ బరువు తగ్గలేకపోతుంటారు. బరువు తగ్గడం కోసం డైట్ పాటించడం, యోగా లేదా వ్యాయామం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే కొందరు ఎంత చేసినా బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. కానీ అలాంటి వారు ఇప్పుడు చెప్పబోయే పలు ఆహారాలను తరచూ తింటుంటే దాంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ ఆహారాలు మీ శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. ఇక అధిక బరువును తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పూట నీటిలో ఖర్జూరాలను నానబెట్టాలి. గుప్పెడు మోతాదులో తీసుకుని నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. ఇలా ఖర్జూరాలను ఉదయమే తింటుంటే శక్తి లభించడమే కాదు మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చయి బరువు తగ్గుతారు. ఉదయం ఖర్జూరాలను తినడం వల్ల బరువు తగ్గవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి కనుక చలికాలం తింటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అధిక బరువును తగ్గించడంలో బాదంపప్పు, వాల్ నట్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతాయి. శరీర మెటబాలిజంను పెంచి అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కనుక బాదం పప్పు లేదా వాల్ నట్స్‌ను గుప్పెడు మోతాదులో తీసుకుని రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా అధికంగానే లభిస్తాయి. ఇతర దుంపలకు ఇది పూర్తిగా భిన్నమైందని చెప్పవచ్చు. ఇతర దుంపలు బరువును పెంచుతాయి. కానీ చిలగడదుంపలు బరువును తగ్గిస్తాయి. ఎందుకంటే ఈ దుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. అలాగే అటుకులతో చేసిన ఆహారం తింటున్నా కూడా బరువు తగ్గవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లను తినడం వల్ల కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకుంటే బరువును తగ్గించుకోవడం ఎంత మాత్రం కష్టం కాదు. చాలా సులభంగానే కొవ్వును కరిగించుకోవచ్చు.

# విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు ఓ పెట్టుబడిః రేవంత్ రెడ్డి





తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లతోపాటు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

# నమ్మిన ప్రజలను నట్టేట ముంచి పండుగలా!



ఓ ఊరిలో పాముకాటుతో ఒకాయన చనిపోయాడట. కొందరు సావు కాడికిపోయి.. 'పాము ఏడ కరిచింది? కన్ను కింద కరిచిందా.. ఇంకా నయం కన్ను మీద కరవలేదు. కన్నుపోతుండె' అని వారు అన్నరట. మనిషే సచ్చిపోయిండు. ఇక పాము ఏడ కరిస్తే ఏంది? ఆడ కరిస్తే కన్ను పోతుండె.. ఈడ కరిస్తే కాలుపోతుండె అనడంలో అర్థం ఉందా? కేసీఆర్ అప్పట్లో చెప్పే ఈ కథ లెక్కనే ఉన్నది కాంగ్రెస్ పాలకుల పనితీరు. ఇంకా చెప్పాలంటే సంపినోడే సావుకాడికి పోయి సావు డప్పు కొట్టినట్టు ఉంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ పాలమూరును నిర్లక్ష్యం చేసిందే కాంగ్రెస్ పార్టీ. పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్నా సాగు నీళ్లు అందించలేని అసమర్థత కాంగ్రెస్ పాలకులది. ఉమ్మడి ఏపీని 40 ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రాజెక్టులు నిర్మించి పాలమూరుకు నీళ్లివ్వలేకపోయింది. ఏటికేడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని సాగదీసే చరిత్ర ఉన్న హస్తం పాలకులు నేడు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోతున్నారు. నాటి కాంగ్రెస్ పాలకుల చేతకాని పాలనే పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు తెచ్చిపెట్టింది. నేటి పాలకులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. అంతేకాదు, 'పాలమూరు మాదిగలు డప్పులు కొట్టాలె.. మనది మాదిగల జిల్లా' అంటూ ముఖ్యమంత్రి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఎన్ని జన్మలెత్తినా కాంగ్రెస్ పార్టీ పాలమూరుకు చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం లభించదు. సకలజనుల వనరులను సర్వనాశనం చేసి, జలహారతులిచ్చి 'మా నీళ్లు తీసుకుపోండి' అని నీళ్ల దోపిడీకి సహకరించిన పార్టీ మళ్లీ అందలమెక్కడం మన ఖర్మ. నాటి పరాయి పాలనలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి, జల వనరులు సృష్టించిన మనీషి కేసీఆర్. సాగు, తాగునీరు అందించడమే కాకుండా రైతుబంధు ఇచ్చి రైతన్నల మోములో చిరునవ్వులు పూయించింది కేసీఆర్ సర్కార్. కేసీఆర్ హయాంలో పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో గ్రామ దేవతలను కొలుస్తూ దాదాపు 40 ఏండ్ల తర్వాత పెద్దావర పండుగను రైతాంగం ఘనంగా జరుపుకొన్నది. ఆ సంబరాలు ఎంతో కాలం ఉండవంటూ మార్పు అనే పేరుతో వచ్చిన కాంగ్రెస్ సకల విధ్వంసాలు సృష్టిస్తున్నది. ఆనాటి రోజులు తెస్తామని చెప్పినట్టే నాటి నిర్లక్ష్యపు పాలన మళ్లీ తీసుకొచ్చింది నయవంచక కాంగ్రెస్. తాను పాలమూరు బిడ్డనని, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తానని చెప్పి ఉన్న ప్రాజెక్టును పడావు పెట్టిన్రు. అంతేకాదు, నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పేరుతో సగం పాలమూరును మళ్లీ ఎడారి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతాంగాన్ని సకల విధాలుగా ధ్వంసం చేసి రైతు పండుగలంటూ హడావుడి చేస్తున్నారు. అసలెందుకు రైతు పండుగలు జరుపుతున్నట్టు? పచ్చబడ్డ పాలమూరును ఎండబెట్టినందుకా? జాతీయ హోదా తీసుకొస్తానని చెప్పి ప్రాజెక్టును పడావు పెట్టినందుకా? రైతు భరోసా ఇస్తనని చెప్పి కనీసం రైతుబంధు ఇవ్వలేకపోతున్నందుకా? బోనస్‌ను బోగస్ చేసినందుకా? పాలమూరు బిడ్డకు ఒకింత ప్రేమ ఎక్కువ ఉంటదని నమ్మిన ప్రజలను నట్టేట ముంచినందుకా? పండుగలను దండుగ చేసి ప్రచార ఆర్భాటాల కోసం పండుగలు చేస్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. పుట్టిన గడ్డకు సేవ చేసే అవకాశం కోసం చాలామంది ఎదురుచూస్తుంటారు. కానీ, పాలమూరు బిడ్డ మాత్రం వచ్చిన అవకాశాన్ని కృష్ణానది పాల్జేశారు. ఈ ఏడాదికాలంలో పాలమూరుకు ఒరిగిందేమిటి? ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు మానుకొని, పాలనపై దృష్టిపెడితే కనీసం పాలమూరు ఆత్మగౌరవాన్ని నిలబెట్టినవారు అవుతారు.

# నచ్చినోళ్లపైనే దోమల దాడి



రాజమౌళి సినిమాలో.. విలన్‌ను టార్గెట్ చేసిన 'ఈగ'ను తెగ ఎంజాయ్ చేశాం! ఆ 'ఈగ'కు మేమేం తక్కువ కాదంటున్నాయి దోమలు. నలుగురిలో ఒకరిని టార్గెట్ చేయడం వాటికి సరదా! రక్తం రుచి నచ్చితే.. ఎంత అదరగొట్టినా అవి బెదరవు. మన శరీరం నుంచి వెలువడే వాసనలు దోమలకు స్వాగత గీతికలు అవుతాయి. అపరిశుభ్రతే వాటికి మన శరీరంపై దాడిచేసేలా ప్రోత్సహిస్తాయి. అందుకే, ఒకేచోట నలుగురు ఉన్నా.. దోమలు అందరినీ ఒకేలా కుట్టవు. ఒకరిద్దరిపైనే తెగ దాడి చేస్తుంటాయి.

**వాసనలు పసిగట్టి..**

ఒక్కొక్కరి నుంచి వచ్చే చెమటను బట్టి వారి చర్మం వాసన ఒక్కోరకంగా ఉంటుంది. వీటిని బట్టికూడా దోమలు ఆకర్షితమవుతాయి. శరీరం ఎక్కువగా చెమట పడితే.. చర్మంపై ఉండే బ్యాక్టీరియా యాక్టివేట్ అవుతుంది. అది కార్బాక్సిలిక్ యాసిడ్‌ను విడుదల చేస్తుంది. ఈ యాసిడ్ దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. కాబట్టి, వ్యాయామం, శారీరక శ్రమ ఎక్కువగా చేసిన తర్వాత స్నానం చేయడం అవసరం. దీనివల్ల శరీరం శుభ్రపడి, చెమట వాసన తగ్గి.. దోమలు దరిచేరే అవకాశాలు తగ్గుతాయి.

**బ్లడ్ గ్రూప్‌ను బట్టి..**

వాటికి నచ్చిన బ్లడ్‌గ్రూప్ ఉన్నవారినే దోమలు ఎక్కువగా కుడతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ ఎంటమాలజీ నిర్వహించిన ఓ అధ్యయనం తేల్చింది. ఓ పాజిటివ్, ఓ నెగటివ్ బ్లడ్‌గ్రూప్ వ్యక్తులనే దోమలు ఎక్కువగా కుడతాయట. ఆ తర్వాతి స్థానం.. ఏ బ్లడ్ గ్రూప్ వ్యక్తులది. ఈ మూడు బ్లడ్ గ్రూప్‌లు ఉన్నవారితో పోలిస్తే.. మిగతా వారికి దోమల బెడద కాస్త తక్కువగానే ఉంటుందట. అందుకే.. ఓ, ఏ బ్లడ్ గ్రూప్ ఉన్నవారు దోమల నుంచి తప్పించుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 'చలి'తోపాటే దోమలూ విజృంభిస్తాయి. చర్మాన్ని సూదుల్లా గుచ్చి.. రక్తాన్ని పీల్చేస్తుంటాయి. లేనిపోని అనారోగ్యాలకు గురిచేస్తుంటాయి. దోమల్లో 3,500 కన్నా ఎక్కువ జాతులున్నా.. కేవలం ఆడ దోమలు మాత్రమే మనిషిని కుడతాయి. ఎందుకంటే.. ఆడ దోమల్లో గుడ్లు ఎదగాలంటే.. ప్రోటీన్లు అవసరం అవుతాయి. అవి మనిషి రక్తం నుంచే లభిస్తాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. దోమలు కొందరినే టార్గెట్ చేసి వారినే ఎక్కువగా కుడుతుంటాయి. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**కాక్‌టెయిల్ రుచి మరిగి..**

మనిషి మనిషికీ శరీరతత్వంలో కొన్నిమార్పులు కనిపిస్తాయి. శరీరం నుంచి వెలువడే వాసనలు, ఉష్ణోగ్రతలు వేర్వేరుగా ఉంటాయి. వీటితోపాటు వాళ్లు వేసుకునే దుస్తుల రంగులను బట్టికూడా దోమలు మనుషులను టార్గెట్‌గా చేసుకుంటాయని సెయింట్ లూయిస్ (అమెరికా)లోని టైసన్ రీసెర్చ్ సెంటర్ పరిశోధకులు చెబుతున్నారు. కొన్నిజాతుల దోమలు ఈ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయట! వాటి ప్రవర్తన కూడా చాలా వింతగా ఉంటుందని పరిశోధకులు తేల్చారు. మనిషి చర్మం.. కొన్ని రసాయనాలతో కూడిన ప్రత్యేకమైన కాక్‌టెయిల్‌ను వాయు రూపంలో అతి స్వల్పంగా బయటికి విడుదల చేస్తుందట. ఈ కాక్‌టెయిల్ వాసన భిన్నంగా ఉన్నవారి వైపు దోమలు ఎక్కువగా ఆకర్షితం అవుతుంటాయట.

**కార్బన్ డయాక్సైడ్‌తో జాడ..**

మనిషి శ్వాస ద్వారా బయటికి వదిలే కార్బన్ డయాక్సైడ్ కణాలు.. దోమలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. వీటిద్వారా 30 అడుగుల దూరం నుంచే.. దోమలు మనిషి జాడను గుర్తిస్తాయి. అంతేకాదు.. కార్బన్ డయాక్సైడ్ విడుదలయ్యే రేటును బట్టికూడా ఆకర్షణ ఆధారపడి ఉంటుందట. గర్భిణులు, వ్యాయామాలు ఎక్కువగా చేసేవారు, జీవక్రియ రేట్లు అధికంగా ఉండేవారి నుంచి ఎక్కువ మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంటుంది. అందుకే.. వారిని దోమలు ఎక్కువగా కుట్టే అవకాశం ఉంటుంది.

**ముదురు రంగులేస్తే.. మూడినట్టే!**

ఓ అధ్యయనం ప్రకారం.. నారింజ, ఎరుపు రంగుల తరంగ దైర్ఘ్యాలకు దోమలు ఎక్కువ ఆకర్షితం అవుతుంటాయని తేలింది. దోమలకు స్పష్టమైన చూపు ఉండదనీ, అందుకే కొన్ని ప్రత్యేక రంగులను మాత్రమే అవి గుర్తించగలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, లేత రంగుల దుస్తులను ధరిస్తే.. దోమల బెడద నుంచి తప్పించు కోవచ్చని సూచిస్తున్నారు

**వేడివేడిగా..**

దోమలు వేడి వాతావరణాన్ని ఇష్టపడతాయి. మనిషి శరీర ఉష్ణోగ్రతను బట్టికూడా వారిని కుట్టాలా? వద్దా? అనేది దోమలు నిర్ణయించుకుంటాయట. ఇక సువాసనలు వెదజల్లే సబ్బులు వాడేవాళ్లను కూడా దోమలు ఎక్కువగా కుడతాయి. ఆ సబ్బుల్లోని సువాసనల ప్రభావం.. చర్మంపై చాలాసేపటి వరకు ఉంటుంది. అది దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. అందుకే.. చలికాలంలో అలాంటి సబ్బులను వాడకుండా ఉంటే మంచిదని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

# రాజస్థాన్?లో ఈ ప్రదేశాలు ఔరా అనిపిస్తాయి ఒక్కసారైన చూడాలి



దేశంలో అత్యధిక వేడి ప్రాంతం రాజస్థాన్.. థార్ ఎడారి లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత ఉష్ణోగ్రత కలిగి అయినప్పటికీ.. రాజస్థాన్ సహజ సౌందర్యం చాలా మంది ప్రయాణికులను ఆకర్షిస్తుంది. రాజస్థాన్‌లోని కొన్ని ప్రదేశాలు వర్షాకాలం లేదా శీతాకాలంలో మరింత అందంగా మారుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం రండి. మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

1 / 5

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

2 / 5

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

3 / 5

జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.

జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.


4 / 5

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ది చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ది చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.







## సర్కార్ బడులకు పూర్వ వైభవం తేవాలి



ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు వేలాది మంది పిల్లలతో కళకళలాడేవి. ఊళ్లలో చదువుకోవడానికి పిల్లలకు సర్కారు బడులే ఉండేవి. పెద్దపెద్ద పట్టణాలలో మాత్రమే ఒకటి, రెండు ప్రైవేటు స్కూళ్లు ఉండేవి. అయినా ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేవారు. ధనవంతులు, పేదలు అన్న తేడా లేకుండా ఒక కుటుంబంలా అందరూ ఒకే దగ్గర విద్యనభ్యసించేవారు. ఇప్పుడు పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు.. ఉన్నతోద్యోగాలు చేస్తున్నవారిలో ఎక్కువ మంది సర్కారు బడుల్లో చదివినవారే. వ్యాపారాల్లోనూ దిగ్గజాలుగా ఎదిగి స్థిరపడినవారెందరో సర్కారు బడుల్లో చదివినవారే. అలాంటి సర్కారు బడులకు మళ్లీ పూర్వ వైభవం రావాలి. అది జరగాలంటే ప్రజలే చైతన్యవంతులు కావాలి. ఇటీవల కొంతమంది ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 65 మంది విద్యార్థులుండగా, మూడు రోజుల్లోనే ఆ సంఖ్య 130కి చేరింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్కే సయ్యద్ తన కూతురును, వీఆర్ఏగా పనిచేస్తున్న పెసర మహేష్ తన కుమారుడిని, నవోదయ పాఠశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పెద్దారపు సంపత్ తన కూతురును ప్రభుత్వ బడులలో చేర్పించారు. అలాగే సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు అందె అశోక్ తన కుమారుడిని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. గ్రామ, మండల స్థాయిలలోని అధికారులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన పక్షంలో స్థానికులకు స్ఫూర్తి కలుగుతుంది. సర్కారు బడులకు పూర్వ వైభవం తెచ్చేలా ఉపాధ్యాయులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడితే, మార్పు తప్పకుండా వస్తుంది.

## కందిరీగ కుట్టిన వెంటనే ఇలా చేయండి..



పొరపాటున కందిరీగ కుడితే ఏం చేయాలి? కందిరీగ కుట్టడం వల్ల కలిగే వాపు, నొప్పి నుండి వెంటనే ఎలా ఉపశమనం పొందాలి ? అనే విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. కందిరీగ అంటే ఒక రకమైన కీటకం. ఇవి కుట్టినప్పుడు చాలా నొప్పిగా ఉంటుంది. అంతేకాకుండా అవి కుట్టిన ప్లేస్‌లో వాపు, చర్మం ఎర్రగా మారడం, దురద వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. కొందరికి ఇది అలెర్జీ కలిగేలా కూడా ఉంటుంది. ఈ నొప్పిని భరించడం చాలా కష్టం. సమస్య తీవ్రమైతే, చర్మంపై దద్దుర్లు లేదా జ్వరం వంటి సమస్యలు కూడా రావచ్చు. కానీ మీరు సకాలంలో ఈ ఇంటి నివారణలను పాటిస్తే, ఈ రకమైన సమస్యలను నివారించవచ్చు. దీనితో పాటు మీరు నొప్పి, వాపు నుండి కూడా ఉపశమనం పొందుతారు.

**ఐస్ :**కందిరీగ కుట్టడం వల్ల మంటగా అనిపిస్తే, ప్రభావిత ప్రాంతంపై ఐస్ రాయాలి. ఇలా చేయడం వల్ల మంట, వాపు నుండి ఉపశమనం లభిస్తుంది. మీరు దీన్ని రోజుకు 2 నుండి 4 సార్లు చేయవచ్చు.

**తేనెజి :** మీకు కందిరీగ కుట్టినట్లయితే, ప్రభావిత ప్రాంతంపై తేనె రాయండి. ఇది వాపు, నొప్పి నుండి మీకు ఉపశమనం ఇస్తుంది. దీనితో పాటు ఏదైనా చిన్న గాయం ఉంటే, అది నయం చేయడంలో సహాయపడుతుంది.

**బేకింగ్ సోడా పేస్ట్ :** కందిరీగ కుట్టినప్పుడు, మీరు ప్రభావిత ప్రాంతంపై బేకింగ్ సోడా పేస్ట్‌ను అప్లై చేయండి. ఇలా చేయడం వల్ల వాపు, మంట రెండింటి నుండి మీకు కొంత ఉపశమనం లభిస్తుంది. ఈ నివారణలను పాటించడం ద్వారా మీరు ఉపశమనం పొందుతారు. సమస్య తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించండి

### ఏసీ ఉన్న గదిలో బకెట్‌తో నీళ్లు పెట్టుకోవాలి..

## ఇలా ఎందుకో తెలుసా



ఏసీ ఉన్న గదిలో కచ్చితంగా బకెట్ నీరు పెట్టుకోవాలని నిపుణులు చెబుతుంటారు. ఇలా ఎందుకో ఈ కథనంలో కూలంకషంగా తెలుసుకుందాం. ఏసీ ఓ నిత్యావసరంగా మారిపోయిన రోజులు ఇవి. ఉక్కపోత, వేడి నుంచి ఏసీ తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. అయితే, నిరంతరం ఏసీలో గడిపితే కొన్ని అనారోగ్యాల బారిన కూడా పడాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యలన్నిటికీ ఒకే ఒక పరిష్కారం ఏసీ గదిలో బకెట్ నీళ్లు పెట్టుకోవడమే అని కూడా చెబుతున్నారు. మరి ఏసీ గదిలో బకెట్ నీళ్లతో కలిగే ఉపయోగాలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం. ఏసీ కారణంగా గదిలోని వాతావరణం పొడి బారుతుంది. గాలిని ఏసీ చల్లబరిచే క్రమంలో తేమ శాతం కూడా తగ్గుతుంది. దీంతో, ఏసీలో ఎక్కువ సేపు ఉండే వారిలో చర్మం పొడిబారడం, దురదలు, పెదవులపై పగుళ్లు, కళ్ల దురదలు, గొంతు, ముక్కులో అసౌకర్యం వంటి సమస్యలు వేధిస్తాయి. ఇక సైనస్ వంటి వ్యాధులు ఉన్న వారికి ఏసీలో నరకం తప్పదు. ఈ సమస్యలన్నిటినీ గదిలో బకెట్ నీటిని పెట్టుకోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. బకెట్‌లోని నీరు సహజసిద్ధమైన హ్యూమిడిఫయ్యర్‌లా పనిచేస్తుంది. నీరు క్రమంగా ఆవిరిగా మారి గాల్లో తేమ శాతం ఆరోగ్యకర స్థాయిలో కొనసాగేలా చేస్తుంది. దీంతో, చర్మం పొడిబారదు. శ్వాస సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రాత్రిళ్లు నిద్ర కూడా బాగా పడుతుంది. హ్యూమిడిఫయ్యర్‌ల లాగా గదిలో భారీ శబ్దం కూడా ఉండదు.

గాల్లో తేమ శాతం తగ్గడం ఆరోగ్యంపైనే కాకుండా పర్యావరణంపైన కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఇంట్లో చెక్క ఫర్నీచర్‌లో పగుళ్లు ఏర్పడతాయి. ఇంట్లోని మొక్కలు కూడా వడిలిపోతాయి. ఇలాంటప్పుడు గదిలో బకెట్ నీరు పెట్టుకుంటే సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. స్టాటిక్ ఎలక్ట్రిసిటీ ముప్పు కూడా తగ్గుతుంది. ఏసీ గదిలో నిద్రిస్తున్నప్పుడు కొందరిలో గొంతు తడారిపోయి పలుమార్లు మెళకువ వస్తుంది. ఫలితంగా మరునాడు ఉదయం అలసటతో నిద్ర లేవాల్సి వస్తుంది. అదే గదిలో బకెట్ నీరు గనక ఉంటే, గాల్లో తేమ శాతం నిలకడగా ఉండి కంటి నిండా నిద్రపడుతుంది. మరుసటి రోజు ఉత్సాహంగా నిద్ర లేవగలుగుతారు. అయితే, గదిలో ఓ మూలన లేదా కిటికీకి పక్కన బకెట్ నీటిని పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. గాలి బాగా వీచే ప్రదేశంలో బకెట్ ఉండాలి. సువాసన కోసం బకెట్‌లో మీకు నచ్చిన ఆయిల్ లేదా నిమ్మ పెచ్చులు కూడా వేయొచ్చు. ఇది సింపుల్ టెక్నిక్ అయినా కూడా ఫలితాలు మాత్రం ఊహించనంత మెరుగ్గా ఉంటాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు.

### పర్యాటకులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్..!

## భారత్ గౌరవ్ రైలులో తొమ్మిదిరోజుల కార్తీకమాసం స్పెషల్ దివ్యదక్షిణ యాత్ర..!




ఈ ఏడాది అక్టోబర్ 23వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభంకానున్నది. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పలు ఆలయాలను దర్శించుకోవాలని పలువురు భావిస్తుంటారు. ముఖ్యంగా శివాలయాలను దర్శించుకోవాలనుకుంటున్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకుటున్న వారికి ఐఆర్‌సీటీసీ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. దివ్యదక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లంగ యాత్ర పేరుతో స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఈ ప్యాకేజీలో ప్రయాణం నవంబర్ 6న ప్రారంభం కానున్నది. టూర్ ప్యాకేజీలో తొమ్మిదిరోజులు, ఎనిమిది రాత్రుల పాటు పర్యటన కొనసాగుతున్నది.

ప్యాకేజీలో తిరువణ్ణామలైలోని అరుణాచలం, రామేశ్వరంలోని రామేశ్వరస్వామి, మధురైలో మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారిలో రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం, త్రివేంద్రంలో అనంతపద్మనాభ స్వామి ఆలయం, తిరుచ్చిలో రంగనాథస్వామి, తంజావూరులోని బృహదీశ్వర ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నది. ఈ టూర్ ప్యాకేజీలో పర్యటన హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మదిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగులో, కావలి, నెల్లూరు, గూడురు, రేణిగుంట స్టేషన్లలోనూ రైలు ఆగుతుంది. ఇక పర్యటన భారత్ గౌరవ్ టూరిజం రైలులో కొనసాగుతుంది.

**పర్యటన కొనసాగేదిలా..**

కార్తీక మాసం ప్రత్యేక దివ్య దక్షిణ్ యాత్ర తొలిరోజు నవంబర్ 6న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి మొదలువుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పర్యాణికులు భారత్ గౌరవ్ రైలులో మొదలవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు బోనగిరికి చేరుతుంది. రోజురోజు వేకువ జామున 1.20గంటలకు కావలి రైల్వేస్టేషన్‌కు రైలు వెళ్తుంది. ఉదయం 7.30 గంటలకు తిరువణ్ణామలై చేరుతుంది. ఆ తర్వాత హోటల్‌కు చేరుకొని దర్శనాలు పూర్తి చేసుకుంటారు. రాత్రి 10గంటలకు స్టేషన్‌కు చేరుకొని రామేశ్వరానికి ప్రయాణమవుతారు. మూడోరోజు ఉదయం 6.30 గంటలకు కుడాల్‌నగర్ స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా రామేశ్వరం చేరుకుంటారు. రామేశ్వర స్వామి దర్శనంతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాలకు వీక్షించేందుకు వెళ్తారు. రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగో బస్సు ద్వారా మధురైకి బయలుదేరుతారు. అక్కడ మీనాక్షి అమ్మవారి ఆలయంలో దర్శనాలు చేసుకుంటారు. సాయంత్రం వరకు షాపింగ్ చేసుకోవచ్చు. రాత్రి 11.30గంటలకు కన్యాకుమారికి వెళ్లేందుకు కుడాల్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వెళ్తారు. ఐదోరోజు కన్యాకుమారి చేరుకొని హోటల్‌కు వెళ్తారు. ఆ తర్వాత రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్‌సెట్ పాయింట్‌ని సందర్శిస్తారు. రాత్రికి కన్యాకుమారిలోనే బస ఉంటుంది. ఆరో రోజు కన్యాకుమారి నుంచి కొచ్వెల్లి చేరుకొని త్రివేంద్రం చేరుకొని అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వెళ్తారు. ఆ తర్వాత కొచ్వెల్లికి చేరుకొని తిరుచిరాపల్లికి వెళ్తారు. ఏడో రోజు శ్రీరంగం చేరుకొని ఆలయానికి వెళ్తారు. లంచ్ చేసుకొని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూరుకి వెళ్తారు. అక్కడ బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. ఎనిమిదో రోజు ఉదయం 8 గంటలకు రేణికుంట చేరుతారు. తొమ్మిదో రోజు వేకువ జామున 2.30గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.

**మూడు కేటగిరిలు.. ప్యాకేజీ ధరలు ఇవే..**

ఈ కార్తీక మాసం స్పెషల్ టూర్ ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందిస్తున్నది. స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కేటగిరిలో అందుబాటులో ఉన్నాయి. స్లీపర్ కేటగిరికి రూ.14,250, థర్డ్ ఏసీకి రూ.21,900, సెకండ్ ఏసీకి రూ.28,450 చెల్లించాల్సి ఉంటుంది. ప్యాకేజీలో రైలు టికెట్, హోటల్‌లో బస, బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి. ఇక పర్యాటకులందరికీ ఇన్సురెన్స్ ఉంటుంది. స్లీపర్ కేటగిరిలోని పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. అలాగే, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. థర్డ్ ఏసీలోని వారికి ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం కల్పిస్తారు. కంఫర్ట్ కేటగిరిలోని అందరికీ ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనంలో ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో బుక్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది. లేకపోతే సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలోని రైల్వేస్టేషన్లలోని కార్యాలయాల్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

## ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే రాకెట్‌లో వచ్చేస్తుంది!



ఏదైనా వస్తువు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే.. చాలా వేగంగా రాకెట్‌లా డెలివరీ చేస్తామని కంపెనీలు చెబుతూ ఉంటాయి.

ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే రాకెట్‌లో వచ్చేస్తుంది!

'డెలివరీ రాకెట్' ప్రయోగం చేసిన చైనా సంస్థ సెపోచ్

అలీబాబా ఈ-కామర్స్‌కు చెందిన 20 కిలోల ప్యాకేజీలతో ప్రయోగం

ఏదైనా వస్తువు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే.. చాలా వేగంగా రాకెట్‌లా డెలివరీ చేస్తామని కంపెనీలు చెబుతూ ఉంటాయి. అయితే రాకెట్‌లా కాదు.. అచ్చంగా రాకెట్‌తోనే డెలివరీ చేస్తే!? భూమ్మీద ఏ మూలనో, వేల కిలోమీటర్ల దూరంలోనో ఉన్నా.. గంటా, రెండు గంటల్లోనే ప్యాకేజీలు చేతికి అందితే!? చైనాకు చెందిన ప్రైవేటు రాకెట్ సంస్థ సెపోచ్ గత నెల 29న చైనా తూర్పు తీర ప్రాంతంలో ఈ తరహా ప్రయోగం నిర్వహించింది. సరుకు రవాణా కోసం ప్రత్యేకంగా స్టెయిన్‌లెస స్టీలు రాకెట్ ప్రాథమిక రూపాన్ని అభివృద్ధి చేసింది. మళ్లీ మళ్లీ వినియోగించగల (పునర్వినియోగ) ఈ రాకెట్ ఎత్తు 26.8 మీటర్లు, బరువు 57 టన్నులు. దీనిలోని కంటెయినర్‌లో సుమారు 10 టన్నుల మేర సరుకులను మోసుకెళ్లగలదు. ప్రస్తుతం రాకెట్ కంటెయినర్‌లో ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అలీబాబా అనుబంధ సంస్థ టావోబావోకు చెందిన 20 కిలోల బరువున్న ప్యాకేజీలను పెట్టి ప్రయోగాత్మకంగా పరిశీలించారు. రాకెట్ 125 సెకన్ల పాటు మంటలు విరజిమ్ముతూ 2.5 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుందని.. తర్వాత షాంగ్‌డోంగ్ ప్రావిన్స్ తీరానికి సమీపంలో సముద్రంలో నిలువునా ల్యాండ్ అయిందని సెపోచ్ సంస్థ తెలిపింది. ఆ రాకెట్‌ను రికవరీ చేశామని, అది ఏమాత్రం దెబ్బతినలేదని.. తమ ప్రయోగం విజయవంతమైందని ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయి ప్రయోగం చేస్తామని తెలిపారు. కాగా, అమెరికా రక్షణశాఖ, వైమానిక దళం, రాకెట్ ల్యాబ్స్ ప్రైవేటు సంస్థ కలసి.. 'డెలివరీ రాకెట్'ను అభివృద్ధి చేయడంపై పనిచేస్తున్నాయి. అయితే అమెరికా ఆయుధాలను రవాణా చేసేందుకు దానిని రూపొందిస్తున్నారు.

## జస్ట్ రూ. 25 తో దేశం మొత్తం చుట్టేయొచ్చు




కేవలం రూ. 25లతో దేశం మొత్తం చుట్టేయొచ్చు అంటే నమ్మగలరా. ఇది నిజంగా నిజం. ఈ రైలు దేశవ్యాప్తంగా ప్రయాణిస్తుంది. దాదాపు 8 వేల కిలోమీటర్లు మేర ప్రయాణిస్తుంది. భారతదేశం భిన్న సంస్కృతులకు.. ప్రకృతి అందాలకు.. చారిత్రక ప్రదేశాలకు.. ఆధ్యాత్మిక ప్రాంతాలకు నెలవు. అలాంటి దేశాన్ని చుట్టేయాలనే కోరిక ఎవరికి ఉండదు? అలాంటి వారి కోసం "జాగృతి యాత్ర" పేరుతో ప్రత్యేక రైలును కేంద్రం తీసుకువచ్చింది. 2008 నుంచి ఈ రైలు నడుస్తోంది. కానీ ఈ రైలు గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ రైలు ప్రధాన ఉద్దేశ్యం వ్యాపారం ద్వారా భారతదేశ నిర్మాణం. ఈ రైలులో ప్రయాణించడం ద్వారా యువత పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవసరమైన నైపుణ్యాలు.. అలాగే స్ఫూర్తిని పొందవచ్చు. ఈ రైలు ప్రయాణంతో పాటు జ్ఞానాన్ని సైతం పెంచుకోవచ్చు. అయితే ఈ రైలులో ఎలా ప్రయాణించాలి.. టికెట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి.. ఎంత ఖర్చవుతుందనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

**ఏడాదికి ఒక్కసారి..**

ఈ రైలు ఏడాదికి ఒక్కసారి మాత్రమే నడుస్తుంది. ఈ రైలు ప్రయాణానికి 500 మంది ప్రయాణికులను మాత్రమే అనుమతిస్తారు. ఇక ఈ రైలు ప్రయాణంలో యువతకు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మెళకువలు నేర్పిస్తారు. కేవలం 15 రోజుల్లో ఈ రైలు సుమారు 8,000 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఢిల్లీ నుండి ప్రారంభం.. ఈ రైలు ఢిల్లీ నుండి ప్రారంభమవుతుంది. మొదటి స్టాప్ అహ్మదాబాద్. ఆ తర్వాత ముంబై, బెంగళూరు మీదుగా మధురై చేరుకుంటుంది. అక్కడి నుండి ఒడిశాలోకి ప్రవేశించి.. మధ్య భారతదేశం ద్వారా తిరిగి ఢిల్లీకి చేరుకుంటుంది. ఈ రైలు ప్రయాణంలో అనేక తీర్థయాత్రా స్థలాలతోపాటు పర్యాటక ప్రదేశాలను సైతం సందర్శించే అవకాశం కల్పిస్తారు.

**ఈ ఏడాది.. ఈ యాత్ర ఎప్పుడు? ఎలా నమోదు చేసుకోవాలి?**

ఈ యాత్ర ప్రతి ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమవుతుంది. అయితే అందుకోసం ముందుగానే పేరు నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలి. ఈ రైలులో ప్రయాణించడానికి వయస్సు 21 నుండి 27 సంవత్సరాల మధ్య మాత్రమే ఉండాలి. ఈ ఏడాది ఈ యాత్ర నవంబర్ 7వ తేదీన ప్రారంభమై.. నవంబర్ 22వ తేదీతో ముగుస్తుంది.

**ఇలా బుక్ చేసుకోవాలి..**

సీటును బుక్ చేసుకోవడానికి % https: //www. jagritiyatra.com%/ అనే వెబ్‌సైట్‌ను సందర్శించి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ రైలులో ప్రయాణించడానికి యువతను మల్టీ-లెవల్ సెలక్షన్ ప్రాసెస్ తర్వాతే ఎంపిక చేస్తారు. ఈ యాత్ర కోసం అక్టోబర్ 15వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు.

**కేవలం రూ. 25..**

కేవలం రూ.25 ఖర్చుతో అద్భుత ప్రయాణం సాధారణ రైలు టికెట్ల కంటే ఈ రైలు ప్రయాణానికి అయ్యే ఖర్చు చాలా స్వల్పం. మీరు ఈ యాత్రకు సంబంధించిన నిబంధనలకు అర్హులు అయితే.. కేవలం రూ.25 మాత్రమే టికెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది. అంటే జస్ట్ రూ.25తో భారతదేశం మొత్తం చుట్టేయవచ్చు!

## ఆడవాళ్లు కాళ్లకు మెట్టెలు ఎందుకు ధరిస్తారు..?

# వీటి వెనుక ఉన్న ఆరోగ్య రహస్యాల గురించి మీకు తెలుసా..?



మన పూర్వీకులు చెప్పిన మాటలు ఊరికే చెప్పినవి కావని.. వాటి వెనుక పెద్ద శాస్త్రీయ కారణాలు ఉన్నాయని ఆయుర్వేద పరిశోధనలు నిరూపిస్తున్నాయి. వీటిలో ముఖ్యమైంది ఆడవాళ్ల కాళ్లకు పెట్టుకునే వెండి మెట్టెల రహస్యం. భారతీయ సంస్కృతిలో ఆడవాళ్లు తమ కాళ్లకు వెండితో చేసిన మెట్టెలు పెట్టుకునే ఆచారం ఉంటుంది. ఇది కేవలం అందం కోసమే కాదు.. ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి.

గర్భాశయం, పాదాల్లోని నరాల మధ్య ఉన్న సహజ సంబంధాన్ని బట్టి.. కాళ్లకు పెట్టుకునే మెట్టెలు కొన్ని ఆరోగ్య సమస్యలను రాకుండా చేస్తాయని నమ్మకం. ముఖ్యంగా గర్భం దాల్చిన సమయంలో వచ్చే తలనొప్పులు, వాంతులు, అలసట, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను తగ్గించడానికి ఇది సహాయపడుతుందట.

వెండిలో ఉండే సహజమైన మాగ్నెటిక్ శక్తి, శరీరంలోని ముఖ్యమైన నరాలపై ప్రభావం చూపి శక్తిని సమతుల్యంగా పంచుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెండిని తాకినప్పుడు మన శరీరంలోని వేడి తగ్గిపోతుంది. రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. ఇది నరాల పనితీరును సమతుల్యం చేస్తుంది.

గర్భిణీ స్త్రీలు రోజూ సరైన సమయంలో ఆ నరాలను చేత్తో నొక్కడం సాధ్యం కాదు. అలాంటి సమయంలో కాళ్లకు ధరించే వెండి మెట్టెల వల్ల కలిగే తక్కువ ఒత్తిడి తరచూ తగిలే స్వభావం ద్వారా.. సహజంగా రిఫ్లెక్స్ మసాజ్ లాగా పని చేస్తుంది. దీని వల్ల శరీరంలోని నాడీమండలం ఉత్సాహంగా మారి ఆరోగ్యం బాగుపడుతుంది.

నడవడం లాంటి రోజువారీ పనుల్లో ఈ మెట్టెలు పాదంలోని కొన్ని ముఖ్యమైన పాయింట్లను తాకి అక్కడ కొద్దిగా ఒత్తిడిని కలిగిస్తాయి. దీని వల్ల నాడీ వ్యవస్థ చురుకుగా మారి హార్మోన్ల సమతుల్యతతో పాటు శరీరంలోని చాలా అవయవాలకు శక్తి అందుతుంది. ఇది గర్భాశయం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.

కాళ్లకు పెట్టుకునే వెండి మెట్టెలలో దాగి ఉన్న రహస్యాలు.. శాస్త్రీయంగా చూసినప్పుడు ఆశ్చర్యంగా అనిపిస్తాయి. ఇది కేవలం ఒక ఆచారమే కాదు.. ఆరోగ్యాన్ని కాపాడే తెలివికి, తరతరాల సంప్రదాయానికి నిదర్శనం.

## ఈ ఆకులు చిన్నగా ఉన్నా.. చేసే మేలు ఎంతో తెలుసా..? ఒకసారి మీరు తిని చూడండి..!



మనం తినే ఆహారంలో సరైన మార్పులు చేసుకుంటే ఆరోగ్యం బాగు చేసుకోవడం పెద్ద కష్టం కాదు. అలాంటి మార్గాల్లో మెంతి ఆకులు ఒకటి. ఇవి పూర్తిగా సహజంగా దొరుకుతాయి. మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవి అందిస్తాయి. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం. మన పెద్దలు.. ముఖ్యంగా పల్లెల్లో ఉండేవాళ్ళు మెంతి ఆకుల గొప్పదనాన్ని చాలా ముందుగానే గుర్తించారు. అయితే ఈ రోజుల్లో నగరాల్లో ఉంటున్న వాళ్ళు ఆరోగ్యకరమైన ఆహారం కావాలని అనుకుంటున్నా.. ఈ చిన్న ఆకుల్లో ఉన్న ఆరోగ్య రహస్యాలను మర్చిపోతున్నారు.

మెంతి ఆకులను పరోటాలు, కూరలు, పచ్చడి లాంటి వాటిలో వాడడం ద్వారా మనం వాటిని సులభంగా మన ఆహారంలో చేర్చుకోవచ్చు. ఈ ఆకుల్లో జీర్ణక్రియకు సహాయపడే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఫైబర్, ప్రొటీన్లు ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా జీర్ణక్రియలు సరిగా జరిగేలా చేస్తాయి.

మధుమేహం ఉన్నవారికి మెంతి ఆకులు చాలా మంచి చేస్తాయి. వీటిలో ఉండే సహజ పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి షుగర్ స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇవి శరీరంలోని అనవసరపు కొవ్వును తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడానికి తోడ్పడతాయి. దీని వల్ల గుండె సమస్యల నుంచి దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుంది.

మెంతులు ఆడవాళ్లకు ఎంతో మేలు చేస్తాయి. బిడ్డ పుట్టాక తల్లి పాలు ఎక్కువ రావడానికి ఇవి సహాయపడుతాయి. అలాగే అరుగుదల సమస్యలు, మలబద్ధకం, గ్యాస్ లాంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహజమైన మందులా పనిచేస్తుంది. మగవాళ్ళ విషయంలో చూస్తే మెంతులు శరీర శక్తిని పెంచడంలో..

సహజ హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో తోడ్పడతాయి. మనసు ఉల్లాసంగా ఉండడమే కాక.. శరీరం దృఢంగా మారడానికి కూడా ఇవి సహాయపడతాయి. మెంతులు రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. సరైన మోతాదులో రోజూ మెంతులను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యాన్ని పూర్తిగా బాగు చేసుకోవచ్చు. మెంతి ఆకులను వాడడం ద్వారా మనం మన ఆరోగ్య ప్రయాణంలో సహజ మార్గాన్ని ఎంచుకున్నట్లే.

## వామ్మో..ఇంత చేదు మాకొద్దని పారిపోతున్నారా..? కాకరకాయ లాభాలు తెలిస్తే..









కూరగాయలన్నింటిలో కాకరకాయ అంటే చాలా మంది దూరం పెడుతుంటారు. అంత చేదు మాకొద్దు బాబోయ్ అంటూ పారిపోతుంటారు. కానీ, ఇందులోని చేదు ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలిస్తే మాత్రం ఇకపై తినకుండా ఉండలేరు. ఈ చేదు కూరగాయలో అనేక పోషకాలు నిండివున్నాయి. కాకరకాయలోని గుణాలు అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. చేదు కాకరకాయ తినటం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం...

షుగర్ కంట్రోల్ అవ్వాలనుకునే డయాబెటిస్ బాధితులకు కాకరకాయ వరం లాంటిది అంటున్నార ఆరోగ్య నిపుణులు. కాకరకాయలోని గుణాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాదు..కాకరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

కాకరకాయ కూరతో పాటుగా జ్యూస్‌లా కూడా తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దాంతో కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువ ఆహారం తీసుకోకుండా చేస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

కాకరకాయలో విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. అలాగే, కాకరకాయ జ్యూస్‌లోని విటమిన్ ఎ, సి వంటి యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. మొటిమలను తగ్గించడంలో చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

తరచూ కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల కాలేయాన్ని శుభ్రపరచడానికి, కాలేయ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలోని విష వ్యర్థాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది.

కాకరకాయలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది ముఖ్యంగా రొమ్ము, ప్రోస్టేట్ పెద్దప్రేగు కాన్సర్ల నివారణలో సహాయపడుతుంది. కాకరకాయలో విటమిన్ ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి కంటి సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది. ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. దంతాలను బలంగా ఉంచుతుంది.

## చాక్లెట్ తినడం వల్ల ఎన్ని లాభాలో తెలిస్తే..

# ఎగిరి గంతేస్తారు..!



అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు. చాక్లెట్ అంటే ఇష్టపడని వారుండరు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ చాక్లెట్ తినేందుకు ఇష్టపడతారు. ముఖ్యంగా అమ్మాయిలైతే చెవి కోసుకుంటారు. చాక్లెట్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఎన్నో బ్రాండ్స్ చాక్లెట్‌లు మార్కెట్లో అమ్ముతుంటారు. అయితే, చాక్లెట్ తినడం వల్ల నోటికి రుచి మాత్రమే కాదు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. మానసిక ఒత్తిడిని తగ్గించే అద్భుత గుణాలు చాక్లెట్‌లో ఉన్నాయని చెబుతున్నారు. మన మెదడులో సెరటోనిన్ హార్మోన్ స్థాయిలను పెంచి ఆందోళనలను తగ్గిస్తుంది. మనసుకు ప్రశాంతాన్నిస్తుంది.

చాక్లెట్‌లో 'ఎల్-ఆర్జినైన్' అనే అమైనో ఆమ్లం ఉంటుంది. చాక్లెట్‌లోని ఫ్లేవనాయిడ్స్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే చర్మానికి రక్తప్రసరణను మెరుగుపరిచి చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గర్భిణిగా ఉన్నప్పుడు రోజూ 30 గ్రాముల చాక్లెట్ తీసుకోవడం వల్ల పిండం ఆరోగ్యంగా ఎదుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గర్భిణులు చాక్లెట్ తినాలని నిపుణులు చెబుతున్నారు. అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు.

## వామ్మో.. సడెన్‌గా మందులు మానేస్తున్నారా..?

# ఎంత డేంజరో తెలుసా..



మారుతున్న జీవనశైలి కారణంగా, అధిక రక్తపోటు గురించి ఫిర్యాదులు ప్రజలలో సర్వసాధారణంగా మారుతున్నాయి. అటువంటి పరిస్థితిలో, వైద్యులు నిరంతరం మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తారు. కానీ చాలా సార్లు ప్రజలు వైద్యుడిని సంప్రదించకుండా మందులు తీసుకోవడం మానేస్తారు.. ఇది చాలా ప్రమాదకరమంటున్నారు వైద్యనిపుణులు.. ఒకప్పుడు వృద్ధాప్యంలో వచ్చే అధిక రక్తపోటు సమస్య ఇప్పుడు యువకులు, మధ్య వయస్కులలో కూడా కనిపిస్తోంది. అటువంటి పరిస్థితిలో, బిపిని నియంత్రణలో ఉంచడానికి వైద్యులు నిరంతరం మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఈ మందులను నిరంతరం తీసుకోవడం చాలా ముఖ్యం. కానీ చాలా సార్లు రోగులు వైద్యుడిని సంప్రదించకుండా మందులు తీసుకోవడం మానేస్తారు.. ఇది అనేక సమస్యలకు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో, గుండె, మెదడు, మూత్రపిండాలు, కళ్ళు తీవ్రంగా ప్రభావితమవుతాయి. దీని వల్ల ఎలాంటి నష్టం జరుగుతుంది.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. అధిక రక్తపోటు కారణంగా, రక్త నాళాలలో ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, మీరు అధిక రక్తపోటుకు మందు తీసుకోవడం ఆపివేస్తే, అది గుండె, మెదడు, మూత్రపిండాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.. నిరంతర అధిక రక్తపోటు కారణంగా అవి దెబ్బతింటాయి. ఇది జీవితాంతం సమస్యలకు కారణం కావచ్చు. అకస్మాత్తుగా మందులు ఆపివేసిన తర్వాత, రోగికి తలనొప్పి, తలతిరగడం, భయము, ఛాతీ నొప్పి, వేగవంతమైన హృదయ స్పందన, కాళ్ళలో వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చు.. ఇలాంటి పరిస్థితుల్లో పరిస్థితి మరింత దిగజారిపోయే అవకాశం ఉంది. రోగిని వెంటనే ఆసుపత్రిలో చేర్చాల్సి రావచ్చు..

### మెదడు రక్తస్రావం లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం

ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి మాట్లాడుతూ.. అధిక రక్తపోటు మందులను ఆపడం ద్వారా మెదడు రక్తస్రావం లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. కొన్నిసార్లు రోగి అకస్మాత్తుగా మూర్ఛపోవడం, శరీరంలోని ఏదో ఒక భాగంలో బలహీనత లేదా మాట్లాడటంలో ఇబ్బంది గురించి ఫిర్యాదు చేయడం ప్రారంభిస్తాడు. అధిక రక్తపోటు మందులను అకస్మాత్తుగా ఆపడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది.. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కిడ్నీ వైఫల్యం కూడా సంభవించవచ్చు. అకస్మాత్తుగా మందులను ఆపడం వల్ల రక్తపోటును నియంత్రించడం కష్టమవుతుంది.. మందుల ప్రభావం కూడా తగ్గుతుంది.

### ప్రజలు మందులను ఎందుకు మానేస్తారు..

చాలా సార్లు రోగులు తమ రక్తపోటు ఇప్పుడు సాధారణమైందని భావిస్తారని, కాబట్టి వారికి మందులు అవసరం లేదని సొంతంగా నిర్ణయం తీసుకుంటారని డాక్టర్ సుభాష్ వివరించారు. కొంతమంది మందుల దుష్ప్రభావాలకు భయపడి మందులు తీసుకోవడం మానేస్తారు. కొంతమంది మతిమరుపు లేదా నిర్లక్ష్యం కారణంగా అధిక బిపి మందులు తీసుకోవడం మానేస్తారు. కొన్ని సందర్భాల్లో, ప్రజలు ఇంటి లేదా ఇతర పద్ధతులపై ఆధారపడటం ద్వారా మందులు తీసుకోవడం మానేస్తారు. చాలా సార్లు ప్రజలు సోషల్ మీడియా లేదా వారి పరిచయస్తుల నుండి సమాచారాన్ని సేకరించడం ద్వారా మందులను ఆపాలని లేదా మోతాదును తగ్గించాలని నిర్ణయించుకుంటారని.. పేర్కొన్నారు.

### వైద్యుడిని సంప్రదించండి

అధిక రక్తపోటు ఉన్న రోగులు ఎప్పుడూ స్వయంగా మందులు తీసుకోవడం ఆపకూడదు. మందులు ఆపాలనే నిర్ణయం ఎల్లప్పుడూ వైద్యుడి సలహా మేరకే తీసుకోవాలి. మందుల దుష్ప్రభావాల గురించి వైద్యుడితో మాట్లాడండి. ఏదైనా ఔషధం దుష్ప్రభావాలను కలిగి ఉంటే, ఆ మందును తీసుకోవడం ఆపండి లేదా వైద్యుడి సలహా మేరకే మోతాదును తగ్గించండి. బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా చేయడం, ఆహారపు అలవాట్లను నియంత్రించడం వంటి మార్పులు ఉంటే, మందులను ఆపవచ్చు లేదా తగ్గించవచ్చు.. కానీ ఈ పనులు కూడా వైద్యుడి పర్యవేక్షణలో చేయాలి.. కావున.. సైలెంట్ కిల్లర్ హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) గురించి బాధపడుతుంటే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించండి..

# ఆకులతో ఆరోగ్యం!



ఆయుర్వేదంలో 'నేరేడు'ది ప్రత్యేక స్థానం. దీని పండ్లు మాత్రమే కాదు.. ఆకులు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అనేక ఔషధ గుణాలతో నిండిన నేరేడు ఆకులు.. వివిధ వ్యాధులను నివారించడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. నేరేడు ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా మారుతాయి. వీటిలోని ఆయుర్వేద సమ్మేళనాలు.. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. నేరేడు ఆకుల కషాయం తాగితే.. విరేచనాలు ఇట్టే తగ్గిపోతాయి. కాలేయం పనితీరు కూడా మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలూ తగ్గిపోతాయి. నేరేడు ఆకుల్లో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలం. ఇవి రక్తంలో చక్కెర విడుదలను నియంత్రిస్తాయి. దాంతో, షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలా.. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుతాయి. భోజనానికి ముందు.. ఓ టీస్పూన్ నేరేడు ఆకుల రసాన్ని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. నేరేడు ఆకుల రసంలో కొద్దిగా ధనియాలు వేసి తాగితే.. జ్వరం తగ్గిపోతుంది.

# ఎల్ఐసీ నుంచి కొత్త ప్లాన్.. 100 సంవత్సరాల వరకు జీవిత బీమా..!









లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (%హా×జ%)లో రకరకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయి. పిల్లల చదువులు, వివాహాలు, ఇతర వాటికి పాలసీలు అందుబాటులో ఉన్నాయి. అయితే సాధారణంగా 60 లేదా 70 ఏళ్ల వరకు కవరేజీ అందించే ప్లాన్స్ ఉండగా,ఇప్పుడు ఏకంగా వందేళ్ల వరకు బీమా కవరేజీ అందించే ప్లాన్స్‌ను తీసుకువచ్చింది..

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) తన కొత్త ప్లాన్ "బీమా కవచ్"ను ప్రారంభించింది. ఇది వినియోగదారులకు 100 సంవత్సరాల వరకు జీవిత కవరేజీని అందిస్తుంది. ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారి కుటుంబానికి బలమైన రక్షణ కోరుకునే వారి కోసం రూపొందించింది. ఈ ప్లాన్ ప్రస్తుతానికి మాత్రమే కాకుండా మీ కుటుంబ భవిష్యత్తుకు కూడా హామీ ఇచ్చే రక్షణను అందిస్తుంది.

**1 / 6**

"బీమా కవచ్" ప్రత్యేక లక్షణం ఏమిటంటే, మీరు వివాహం లేదా పిల్లల జననం వంటి ముఖ్యమైన జీవిత దశలలో మీ బీమా మొత్తాన్ని పెంచుకోవచ్చు. మీరు 'లెవల్ సమ్ అష్యూర్డ్' లేదా 'పెరుగుతున్న సమ్ అష్యూర్డ్' ఎంపికను ఎంచుకోవచ్చు. %హా×జ% ప్రీమియంలు చెల్లించడాన్ని కూడా సులభతరం చేసింది. మీరు ప్రీమియంను ఒకేసారి (సింగిల్ ప్రీమియం) లేదా సాధారణ వాయిదాలలో చెల్లించవచ్చు. అదనపు సౌలభ్యం కోసం మీరు 5, 10 లేదా 15 సంవత్సరాల స్థిర కాలాన్ని కూడా ఎంచుకోవచ్చు. దీర్ఘకాలిక బాధ్యతలను నివారించాలనుకునే వారికి ఇది అనువైనది.

**2 / 6**

చాలా టర్మ్ ప్లాన్‌లు 60 లేదా 70 సంవత్సరాల వరకు మాత్రమే జీవిత బీమా కవరేజీని అందిస్తాయి. కానీ నుండి వచ్చిన ఈ ప్లాన్ 100 సంవత్సరాల వరకు జీవిత బీమాను అందిస్తుంది. దీని అర్థం మీరు ఎక్కువ కాలం జీవించినా, జీవించకపోయినా, మీ కుటుంబ రక్షణ ఎల్లప్పుడూ బలంగా ఉంటుంది.

**3 / 6**

జీవితంలోని వివిధ దశలలో బాధ్యతలు సహజంగానే పెరుగుతాయి. "బీమా కవచ్"లో 'లైఫ్ స్టేజ్ ఈవెంట్స్' ఫీచర్ ఉంది. ఇది జీవితంలోని ముఖ్యమైన దశలలో మీ బీమా మొత్తాన్ని పెంచడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ ఫీచర్ క్రమం తప్పకుండా ప్రీమియంలు చెల్లించే 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది.

**4 / 6**

ఈ పథకాన్ని 18 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులైన వ్యక్తులు పొందవచ్చు. వైద్య పరీక్ష అవసరం. అంతేకాకుండా, మీరు ధూమపానం చేయని వారైతే %హా×జ% మీకు ప్రీమియంపై తగ్గింపును కూడా ఇస్తుంది. ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ రక్షణను అందిస్తుంది. పాలసీ 5, 7, 10, 15 సంవత్సరాల ప్రీమియం చెల్లించుకోవచ్చు. 10, 15, 20, 25 ఏళ్లు పాలసీ టర్మ్ ఉంటుంది. పాలసీ చెల్లింపు వ్యవధి (5, 7, 10, 15 ఏళ్ల) ఆధారంగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. గరిష్ఠ మొత్తంపై ఎలాంటి పరిమితి లేదు.

**5 / 6**

ప్రీమియం టర్మ్ ఆధారంగా చెల్లింపులు ఉంటాయాని గుర్తించుకోండి. ఉదాహరణకు 30 ఏళ్ల వ్యక్తి 20 ఏళ్లకు రూ.2 కోట్ల సమ్ అష్యూర్డ్‌కు పాలసీ కింద ఆప్షన్-1 ఎంచుకున్నట్లయితే ఏటా రూ.19వేలు చెల్లించాలి. మీ వయస్సును బట్టి ప్రీమియం,పాలసీ ఉంటుందని గుర్తించుకోండి. ఈ పాలసీ కోసం ఎల్ఐసీ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు అందిస్తారు. (గమనిక: ఇక్కడ అందించిన సమాచారం మీ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు నిపుణులను సంప్రదించడం అవసరం.)

# గోల్డ్, సిల్వర్ కాదు.. రికార్డులు బ్రేక్ చేస్తున్న మరో మెటల్ ఇదే.. వారి పంట పండింది!



బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో మరో అత్యంత విలువైన లోహం తాను పోటీలో ఉన్నానంటు ముందుకు వచ్చింది. తాను ఏ మాత్రం తక్కువ కాదంటూ ధరల పెరుగుదలలో రికార్డులు తిరగరాస్తోంది. ఆ లోహమే ప్లాటినం. ఏకంగా 173 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత కొంత కాలంగా బంగారం, వెండి ధరలు అడ్డూ అదుపు లేకుండా భారీగా పెరిగిపోతున్న విషయం తెలిసిందే. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ లోహాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అయితే, వీటికి పోటీగా మరో అత్యంత విలువైన లోహం కూడా ఎంట్రీ ఇచ్చింది. అదే ప్లాటినమ్. భారతదేశంలో ఈ ఏడాది ప్లాటినం ధర ఏకంగా 173 శాతం పెరిగిపోవడం గమనార్హం. అయినప్పటికీ, బంగారం, వెండి కంటే కూడా ప్లాటినం ధర తక్కువగానే ఉందని చెప్పవచ్చు. పది గ్రాముల ప్లాటినం ధర రూ. 70,000 కంటే తక్కువగానే ఉంది. అయితే, ఈ ఏడాది 173 శాతం ప్లాటినం ధర పెరగడంతో ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తెచ్చి పెట్టింది.

### గోల్డ్, సిల్వర్‌ను వెనక్కి నెట్టిన ప్లాటినం

డిసెంబర్ 27న 10 గ్రాముల ప్లాటినం ధర రూ. 4,320 నుంచి 68,950కి పెరగ్గా.. 100 గ్రాముల ప్లాటినం రేట్ ఏకంగా 43,200 నుంచి రూ. 6,89,500కు పెరిగింది. ప్రస్తుతం చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ లాంటి నగరాల్లో 10 గ్రాముల ప్లాటినం ధర రూ. 68,950గా ఉంది. బంగారం, వెండి లాగానే ప్లాటినం ధర కూడా రికార్డు హైకి చేరుకోవడం గమనార్హం. అయినప్పటికీ బంగారం, వెండి కొనుగోళ్ల కంటే ప్లాటినం కొనుగోళ్లు ఎక్కువగా ఉన్నాయి. డిసెంబర్ 2025లో బంగారం 24 కారట్ 10 గ్రాముల బంగారం ధర 8.24 శాతం పెరగ్గా, వెండి 33.51 శాతం పెరిగింది. అదే సమయంలో ప్లాటినం మాత్రం ఏకంగా 41.5 శాతం పెరుగుదలను నమోదు చేయడం గమనార్హం. గత సంవత్సరం డిసెంబర్ 28, 2024 నాడు ప్లాటినం 10 గ్రాముల ధర రూ. 25,250 ఉంది. ఆ తర్వాత ప్రస్తుతం ఊహించని విధంగా 173.06 శాతం పెరగడం సంచలనంగా మారింది.

### ప్లాటినం ఇన్వెస్టర్ల పంట పండింది

ఈ క్రమంలో బంగారం, వెండి లోహాలపై ఇన్వెస్ట్ చేసిన వారి కంటే ప్లాటినంపై పెట్టుబడి పెట్టుకున్నవారు అత్యధికంగా లాభపడ్డారు. 2024లో ప్లాటినంపై రూ. 50,000 పెట్టుబడిన వారికి 2024 డిసెంబర్‌లో 173.07 శాతం లాభం పొందారు. అంటే పెట్టిన రూ. 50,000లకు డిసెంబర్ 27, 2025 నాటికి వారు రూ. 1,36,500 లాభంగా ఆర్జించారు.

### ప్లాటినం ధరలు పెరగడానికి కారణం?

ట్రేడింగ్ ఎకనామిక్స్ డేటా ప్రకారం ప్లాటినం ఫ్యూచర్స్ %వి%2,400కు పెరిగి సరికొత్త రికార్డులను సృష్టించింది. డిమాండ్ ఎక్కువ కావడం.. సరఫరా తగ్గిపోవడంతో ధరలు పెరిగిపోవడానికి కారణం. దీంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల మధ్య పెరిగిపోయిన ఉద్రిక్తతలు, అమెరికా ఆంక్షలు, వెనిజుల ఆయిల్ షిప్‌మెంట్స్, నైజీరియాలో ఇస్లామిక్ స్టేట్ టార్గెట్‌గా మిలిటరీ దాడులు, రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం లాంటి చాలా అంశాలు ప్లాటినం ధరలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఈయూ, చైనా ఇండస్ట్రీల నుంచి ప్లాటినం డిమాండ్ స్థిరంగా పెరుగుతుండటం కూడా మరో కారణం. రానున్న కాలంలో కూడా ప్లాటినం ధరలు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఈ బ్యాంకులు మూతపడనున్నాయ్.. ప్రభుత్వం సంచలన నిర్ణయం!



కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకోబోతున్నాయి. దేశంలో మరిన్ని బ్యాంకులను విలీనం చేసేందుకు ఆర్బీఐ,కేంద్రం చర్చలు జరుపుతున్నాయి. ఇప్పటికే కొన్ని బ్యాంకులను విలీనం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరి కొన్ని బ్యాంకులను..దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉనికి సంక్షోభంలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఒక పెద్ద అడుగు వేయబోతోంది. కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనం గురించి ఆలోచిస్తోందని వర్గాల ద్వారా సమాచారం. కేంద్రం ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చర్చలు ప్రారంభించింది. మెరుగైన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో దేశంలోని బ్యాంకులు విస్తరించాలని యోచిస్తున్నాయి. అందువల్ల ప్రభుత్వం మరోసారి ప్రభుత్వ రంగ బ్యాంకులను చేరుకుంటుంది. గత నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారతదేశానికి మరిన్ని పెద్ద, ప్రపంచ స్థాయి బ్యాంకులు అవసరమని అన్నారు. తరువాత ప్రభుత్వం ఇప్పటికే బ్యాంకు ఏకీకరణను ప్రారంభించి ఉండవచ్చని ఊహాగానాలు వచ్చాయి.

# మీకు ఒకటి కంటే ఎక్కువ PF అకౌంట్లు ఉన్నాయా? వాటిని విలీనం చేయడం ఎలా?




చాలా మంది ఉద్యోగులకు పీఎఫ్ అకౌంట్ ఉంటుంది. అయితే ఒక కంపెనీ నుంచి ఉద్యోగాన్ని వదిలివేసి కొత్త కంపెనీలో ఉద్యోగం చేస్తున్నప్పుడు అక్కడ కొత్త పీఎఫ్ అకౌంట్ ఉంది. ఇలా ఒక ఉద్యోగికి ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ అకౌంట్ ఉంటే సమస్యలు తలెత్తవచ్చు. మరి వాటిని విలీనం చేయడం ఎలాగో తెలుసుకుందాం.. మీరు ఉద్యోగాలు మారినప్పుడు మీ పాత ఖాతా లేదా ఖాాచీ (ఖఅఱఙవతీఝశ్రీ-ాాఎఔశీబత్ చీబఎవతీ%) వివరాలను మీ కొత్త యజమానితో పంచుకోకపోతే మీకు ఎక్కువగా యూఏఎన్‌లు ఉండే అవకాశం ఉంది. ఇది మీకు చిన్నదిగా అనిపించవచ్చు. కానీ ఇది మీ %ూఖీ% వడ్డీ, పన్ను ప్రణాళిక, ఉపసంహరణలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం, ఒక ఉద్యోగికి ఒకే %ఖూాచీ% ఉండాలి. మీకు ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ అకౌంట్లు ఉంటే వాటిని విలీనం చేయడం చాలా అవసరం. ఎలాగో తెలుసుకుందాం.

### ఒకటి కంటే ఎక్కువ UANలు ఎందుకు ఉంటాయి?

ప్రతి ఉద్యోగికి పీఎఫ్ అకౌంట్ ఉంటుంది. అకౌంట్‌కు యూఏఎన్ ఐడీ ఉంటుం. ఒక ఉద్యోగి ఉద్యోగం మారుతున్నప్పుడు తన పాత యూఏఎన్‌ని అందించకపోతే కొత్త యజమాని కొత్త యూఏఎన్‌ని జనరేట్ చేస్తాడు. చాలా సందర్భాలలో మునుపటి యజమాని నిష్క్రమణ తేదీని అప్‌డేట్ చేయకపోవడం, ఆధార్ లేదా పాన్ లింక్ చేయకపోవడం లేదా పేరు, పుట్టిన తేదీలో స్వల్ప తేడాలు కారణంగా కొత్త %ఖూాచీ% ఉత్పత్తి అవుతుంది. ఆధార్, పాన్ వివరాల మధ్య వ్యత్యాసాలు ఉంటే %జూాఖీూ% వ్యవస్థ పాత యూఏఎన్‌ని మ్యాప్ చేయడానికి బదులుగా కొత్త ని జారీ చేస్తుంది.

# రూ. 10 వేలు పెట్టుబడితో ఏకంగా రూ. 1 కోటి రాబడి.. ఎలాగంటారా.. తెలిస్తే మీరు కూడా.!



ఇప్పుడున్న పరిస్థితుల బట్టి.. అప్పులు ఎక్కువ అవుతున్నా.. కచ్చితంగా సేవింగ్స్ మాత్రం చేయాల్సి వస్తుంది. చిన్నదైనా.. కొద్ది కొద్దిగా సేవింగ్స్ మొదలు పెట్టాల్సిందే. మరి ఎందులో పెట్టాలి.? స్టాక్స్, ఫండ్స్.. గోల్డ్, సిల్వర్ ఇలా ఆప్షన్స్ చాలానే ఉన్నాయి. వాటిల్లో ఏది బెస్ట్.? స్టాక్ మార్కెట్ అనేది ఎప్పుడూ లాటరీ లాంటిదని అందరూ భావిస్తారు. కానీ అది తప్పు.! మంచి ఫండమెంటల్స్, గ్రోత్, ఆదాయం, లాభాలు ఉన్న బెస్ట్ కంపెనీలలో మనం ఇన్వెస్ట్ చేశామంటే.. కచ్చితంగా అది అధిక రాబడి తెచ్చిపెడుతుంది. ఇలాంటి సందర్భాలు గతంలోనే కాదు.. ఇప్పుడు కూడా ఉన్నాయి. సరిగ్గా అలాంటి ఓ స్టాక్ గురించి మాట్లాడేసుకుందాం. దీని పేరు ఎప్పుడూ స్థాపించబడిన పూరాతన కంపెనీ ఇది. %ఔఝుతీవవ% గ్రూప్‌కు చెందిన ఈ కంపెనీ ప్రస్తుత మార్కెట్ క్యాప్ సుమారుగా రూ. 10 వేల కోట్లు ఉంటుంది. బుక్ వాల్యూ కూడా రూ. 63గా ఉంది. అయితే ఈ సంస్థ షేర్ 2020 వరకు రూ. 1గా ఉంది. ఆ సమయంలో రూ. 10 వేలు ఇందులో పెట్టుబడి పెట్టినట్లయితే.. మీకు సుమారుగా రూ. 10 వేల షేర్స్ వస్తాయి. ఇక ఇప్పుడు ఈ షేర్ వాల్యూ రూ. 966గా ఉంది. అలాగే 2024 ఏప్రిల్‌లో రూ. 2748 ఆల్‌టైం హైకి చేరింది. మన ఆ సమయంలో డబ్బులు మొత్తం బయటకు తీసినా.. రూ. 2.7 కోట్లు.. లేదా ఇప్పుడు తీసినా.. రూ. 96 లక్షలు రాబడి వస్తుంది. ఫిగర్స్ చూసి ఆశ్చర్యపోకండి. ఇది నిజంగా నిజం.! ఈ కంపెనీకి ప్రమోటర్స్ 74.39 శాతం ఉండగా.. ఫారిన్ ఇన్వెస్టర్లు 1.38 శాతం, ఇక ఇండియన్ ఇన్వెస్టర్లు 0.12 శాతంగా ఉన్నారు. అలాగే ఈ సంస్థ పేరెంట్‌గా ఆ తర్వాత ఐపీవోకు వచ్చిన కూడా పెద్ద హిట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ షేర్ ధర రూ. 3046.7గా ఉంది. కాగా, స్టాక్స్ ఎక్కడో చూశాం కదా.. తక్కువకు దొరుకుతున్నాయి అని పేలవమైన వాటిల్లో పెట్టకూడదు. ఓ సంస్థ గ్రోత్, ఆదాయం, లాభాలు, అప్పులు, మార్కెట్ క్యాప్, ఆర్డర్స్ లాంటివి క్షుణ్ణంగా పరిశీలించి..

# ప్రపంచంలోనే అతి చిన్న రైలు.. ముచ్చటగా 3 బోగీలు, 300మంది ప్యాసింజర్లతో జర్నీ..




భారతీయ రైల్వేల్లో ఎన్నో విశేషాలున్నాయి. కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ నుండి ఎర్నాకులం జంక్షన్ వరకు నడిచే 3 బోగీల డెము రైలు దేశంలోనే అతి చిన్న ప్యాసింజర్ రైలుగా ప్రసిద్ధి. అందమైన మార్గంలో నడిచే ఈ రైలుకు ప్రయాణికులు తగ్గడంతో సేవలు ఆగిపోతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇండియన్ రైల్వేల ప్రత్యేకతల్లో ఒకటి. మన భారతీయ రైల్వేలు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన, అందుబాటులో ఉండే మెరుగైన ప్రయాణ సదుపాయం. ఇకపోతే, మన ఇండియన్ రైల్వేలో ఎన్నో వింతలు, విశేషాలు వెలుగు చూస్తుంటాయి. అత్యంత వేగంగా వెళ్లే రైళ్లతో పాటు.. అతి నెమ్మదిగా ప్రయాణించే రైళ్లు కూడా ఉన్నాయి. అతి చిన్నరైల్వే స్టేషన్లు, అతి పెద్దవి, అత్యధిక ప్రయాణీకులతో ఎప్పుడూ రద్దీగా ఉండే స్టేషన్లు కూడా ఉన్నాయి. అంతేకాదు.. రైల్వే ప్రయాణం అంటే సౌలభ్యం మాత్రమే కాదు.. అద్భుతమైన అనుభూతి, అందమైన ప్రకృతి అందాలను పరిచయం చేస్తుంది. ఇలాంటి ఎన్నో ఆసక్తికర విషయాలు మన భారతీయ రైల్వే సొంతం.. ఇంతకీ అసలు విషయం ఏంటంటే మన భారతీయ రైల్వేలో అతి రైలు కూడా ఒకటి ఉంది. ఇది ఎంత చిన్నది అంటే.. ఇందులో కేవలం 3 బోగీలు మాత్రమే ఉంటాయి. ఈ బుల్లి ట్రైన్ మన దేశంలోనే అతి చిన్న ప్యాసింజర్ రైలుగా ప్రసిద్ధి. అదే కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ నుంచి ఎర్నాకులం జంక్షన్ వరకు ప్రయాణించే మూడు బోగీల డెము రైలు. ఇది మన దేశంలోని అన్ని రైళ్లలో కెల్లా అతి చిన్నది. ఆకు పచ్చని రంగులో చూడముచ్చటగా ఉండే ఈ డెము రైలులో మూడు బోగీలలో 300 మంది ప్రయాణికులు కూర్చునే సీట్లు ఉన్నాయి. ఈ రైలు మార్గం చాలా అందంగా ఉంటుంది. ఈ రైలు రోజుకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం నడుస్తుంది. స్థానికులు దీనిని చూసి ఎంతగానో ఆనందిస్తారు. ఈ రైలు ఒకే స్టాప్‌తో 40 నిమిషాల్లో 9 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. కానీ, ఎక్కేవాళ్లే లేకుండా పోయారు. ప్రయాణికులు లేకపోవడంతో ఈ రైలు సేవలను ఇంతటితో ముగిస్తారేమోననే సందేహం ప్రజల్లో వినిపిస్తోంది.

# CEO సార్.. మీరు చాలా గ్రేట్ సార్.. ! కంపెనీ అమ్మేసి ఒక్కో ఉద్యోగికి రూ. 4కోట్లు ఇస్తున్న బాస్..




ఇప్పుడు చాలా కంపెనీల్లోనూ శాంటా క్లాజ్ గిఫ్ట్ కల్చర్ కొనసాగిస్తున్నారు. ఉద్యోగులు ఒకరి ఒకరు బహుమతులు అందజేసుకునే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ఎవరు ఎవరికి ఎలాంటి గిఫ్ట్ ఇస్తారో ఎవరికీ తెలియదు..! ఇందులో భాగంగా ఈసారి తమకు ఏ బహుమతి వస్తుందో తెలుసుకోవాలని ఓ కంపెనీ ఉద్యోగులు కూడా క్రిస్మస్ నాడు శాంటా క్లాజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అంతలోనే వారికి తమ కంపెనీ వారికి కలలో కూడా ఊహించని బహుమతి ఇచ్చింది. 540 మంది ఉద్యోగులకు ఏకంగా రూ. 2,100 కోట్ల బోనస్ ఇచ్చింది. క్రిస్మస్ పండగ సందర్భంగా ఒక సూపర్ గేమ్ ఉంటుంది.. అది సీక్రెట్ గిఫ్ట్..క్రిస్మస్ నాడు శాంటా క్లాజ్ తనకు ఇష్టమైన పిల్లలందరికీ బహుమతులు అందిస్తూ ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తాడు. అందుకే ఈ శాంటా అంటే పిల్లలకే కాదు.. పెద్దలకు కూడా ఎంతో ఇష్టం. ఇప్పుడు చాలా కంపెనీల్లోనూ శాంటా క్లాజ్ గిఫ్ట్ కల్చర్ కొనసాగిస్తున్నారు. ఉద్యోగులు ఒకరి ఒకరు బహుమతులు అందజేసుకునే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ఎవరు ఎవరికి ఎలాంటి గిఫ్ట్ ఇస్తారో ఎవరికీ తెలియదు..! ఇందులో భాగంగా ఈసారి తమకు ఏ బహుమతి వస్తుందో తెలుసుకోవాలని ఓ కంపెనీ ఉద్యోగులు కూడా క్రిస్మస్ నాడు శాంటా క్లాజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అంతలోనే వారికి తమ కంపెనీ వారికి కలలో కూడా ఊహించని బహుమతి ఇచ్చింది. 540 మంది ఉద్యోగులకు ఏకంగా రూ. 2,100 కోట్ల బోనస్ ఇచ్చింది. ఈ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. సోషల్ మీడియాలో ప్రజలు అతన్ని నిజ జీవిత శాంటా అని పిలుస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే

### కంపెనీ అమ్మేసి ఉద్యోగులకు బోనస్..

అమెరికాలోని లూసియానాకు చెందిన ఒక వ్యాపారవేత్త హృదయాన్ని కదిలించే పని చేసాడు. దాని వల్ల అతనికి సోషల్ మీడియాలో రియల్ లైఫ్ శాంటా అనే బిరుదు వచ్చింది. గ్రాహం వాకర్ తన ఫ్యామిలీ నడిపిస్తున్న తయారీ ఫైబర్‌బాండ్‌ను కంపెనీ అమ్మకానికి పెట్టారు. తన తండ్రి స్థాపించిన కంపెనీని ఇటీవల 1.7 బిలియన్ డాలర్లకు అమ్మేశారు. అయితే, కంపెనీ అమ్మేందుకు ముందే కొనుగోలుదారు అయిన ఈటన్ కంపెనీకి ఓ కండీషన్ పెట్టారు సీఈఓ గ్రాహమ్ వాకర్. కొనుగోలు డీల్‌లో 15 శాతం వాటా అంటే దాదాపు రూ. 2 వేల కోట్లను గత కొన్నేళ్లుగా ఈ కంపెనీలోనే పని చేస్తున్న 540 మంది ఉద్యోగుల కోసం కేటాయించాలని స్పష్టంగా చెప్పారు.

### రూ.2,100 కోట్ల బోనస్:

నివేదికల ప్రకారం, కంపెనీ మొత్తం అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయంలో 15శాతం. దాదాపు %వి%240 మిలియన్లు అంటే సుమారు రూ.2,157 కోట్లు 540 మంది ఉద్యోగులకు షేర్ చేశారు. దీని అర్థం ప్రతి ఉద్యోగికి సగటున సుమారు %వి%443,000 అంటే సుమారు 3.7 కోట్లు బోనస్ లభిస్తుంది. ఈ చెల్లింపు మొత్తం ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తారు. అయితే ఉద్యోగులు ఈ కాలం వరకు కంపెనీలోనే ఉండాల్సి ఉంటుంది.

### ఇటువంటి ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం ఏమిటి..?:

ఉద్యోగుల నిజాయితీ వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రాహం వాకర్ వివరించారు. కష్ట సమయాల్లో కూడా చాలా మంది ఉద్యోగులు కంపెనీతోనే ఉన్నారని, వారి విధేయతను గౌరవించాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. జూన్‌లో బోనస్ చెల్లింపులు ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో చాలా మంది ఉద్యోగులు అనిశ్చితంగా ఉన్నారు. కొందరు మొదట్లో దీన్ని జోక్ అని భావించగా, మరికొందరు భావోద్వేగానికి గురై ఏడ్చారని చెప్పాడు.

### ఉద్యోగుల జీవితాల్లో మార్పు:

చాలా మంది ఉద్యోగులు ఈ డబ్బును తమ కలలను నెరవేర్చుకోవడానికి ఉపయోగించారు. కొందరు గృహ రుణాలు చెల్లించారు. మరికొందరు అప్పులు తీర్చారు. మరికొందరు తమ పిల్లల చదువుల కోసం ఉపయోగించారు. 1995 నుండి కంపెనీలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగి, తన సొంత బోటిక్ తెరవాలనే తన కలను నెరవేర్చుకోవడానికి ఈ డబ్బును ఉపయోగించారు. మరికొందరు ఆ డబ్బును ఇతర ముఖ్యమైన అవసరాలకు ఉపయోగించారు.

### ఇలాంటి నిర్ణయం అతి ముఖ్యమైనది..?:


సాధారణంగా, ఒక కంపెనీని అమ్మేసినప్పుడు వాటాదారులు బోనస్‌లను అందుకుంటారు. కానీ ఈ సందర్భంలో ఉద్యోగులు కంపెనీలో వాటాలను కలిగి లేనప్పటికీ, ఈ ప్రయోజనాన్ని పొందారు. అందుకే కంపెనీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయంతో నిజమైన నాయకత్వం, మానవత్వం కలిగిన వారిగా ప్రశంసలు పొందుతున్నారు. ఈ వార్త తెలిసిన నెటిజన్లు సైతం పెద్ద సంఖ్యలో స్పందించారు. చాలా మంది సదరు కంపెనీ ఓనర్‌ని అసలైన హీరోగా అభివర్ణిస్తున్నారు. ఇటువంటి చర్యలు మానవత్వంపై విశ్వాసాన్ని పెంచుతాయని అంటున్నారు. మరొకరు స్పందిస్తూ.. ఇది నిజమైన పెట్టుబడిదారీ విధానం.. తన ఉద్యోగులందరినీ ఒక కుటుంబంగా భావించే బాస్ అంటూ కొనియాడారు.

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ.అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ డం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ డం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ డం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత





దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ.150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్–సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.



# సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా?

బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 s స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కెరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమా నులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్టైంది.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com